స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 327 :: హైదరాబాద్ శనివారం 16 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101291

మూఢ ఆచారాలను విడువని ఆటవిక జాతులు

హైదరాబాద్, డిసెం 15

ఏదైనా నేరం చేసినట్లు అనుమానింపబడిన వ్యక్తి తనకర్మోపిత్వాన్ని నిరూపించుకోడానికై సల సల్రాగుతున్న నూనెలో చేతులుంచాలనీ, ఎర్రగా కాలిన ఇనుపకడ్డీని పట్టుకోవాలనీ, కణ కణ మండే నిప్పులమీద నడవాలనీ బలవంతపెట్టే ఆటవిక జాతులు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లు రాష్ట్ర ఆటవిక జాతుల విచారణా సంఘాధ్యక్షుడు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య నేడు తెలిపారు.

మిగిలినసీట్ల నిర్ణయం నేడే పూర్తికావచ్చు

హైద్రాబాదు, డిసెంబరు 15

18వ తేదీ నుండి కాంగ్రెసు కార్యవర్గం పాట్నా మహాసభలను తీరానాల రచనలో నిమగ్నంకావలసిఉంటుంది కాబట్టిఆంధ్ర దేశ్ కాంగ్రెస్ అభ్యర్థుల తుదిజాబితాలో ఇంకా మిగిలిఉన్న స్థానాల విషయమై నిర్ణయం జరిగి లిస్టుపూర్తిగా రేపు విడుదలకాగలదని ఇక్కడికి అందుతున్న వర్తమానాన్నిబట్టి ఊహించబడుతున్నది. పి.సి.సి. అధ్యక్షుడు పళ్ళంరాజు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరి, శ్రీ బిఎస్ఎనంద రెడ్డి ఢిల్లీకి వెళ్ళిఉన్నారు. ఈ వారంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కూడా హైద్రాబాదు రాగలరట.

ఆర్.టి.సి.సిబ్బందికి రు.10 కనీసలాభంచూపుతూ కొత్తస్కేళ్లు

ఐదేళ్ల పారిశ్రామిక శాంతి ఒప్పందం పై సంతకాలు

1961 సెప్టెంబర్ 1 నుండి అమలుజరిగే కొత్త వేతనాలవల్ల ఏటా 20 లక్షల అదనపు వ్యయం

హైద్రాబాద్, డిసెం 15

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మొత్తం 10400 మంది ఉద్యోగులకు కొత్తగా ప్రకటించబడినజీతాల స్కేళ్ళప్రకారం నెలకు 10రూపాయలనుండి 40రూపాయల వరకూ కూడా లాభము జరుగనున్నది. ఈ క్రొత్త స్కేళ్ళు 1961సెప్టెంబర్ 1నుండి అమల్లోకి తేబడుతున్నాయి. ఈకొత్త వేతనాల ఫలితంగా కార్పొరేషన్ సిబ్బందికి నిర్వాహకవర్గానికి మధ్య 5 సంవత్సరాల పారిశ్రామిక శాంతి ఒప్పందంకూడా కుదిరింది.

ఆర్.టి.సి. సిబ్బందికి నేడు ప్రకటించబడిన వేతనాల స్కేళ్ళను, సిబ్బంది యూనియన్లు అంగీకరించి హర్షం తెలిపాయి. ఈ స్కేళ్ళ మూలముగా ఏడాదికి 20 లక్షలు అదనపు ఖర్చు జరుగుతుంది. ఉద్యోగులకు రు. 10 నుండి రు. 30 వరకు లాభం యేర్పడే యీ స్కేళ్లవల్ల కొద్దిమందికి రు. 100 వరకూ కూడా లాభం చేకూరింది.

రాష్ట్ర ప్రభుత్వ లేబర్ కమిషనర్ సమక్షాన యీ సాయంత్రం కార్పొరేషన్ ప్రతినిధులు, సిబ్బంది యూనియన్, సూపర్వయిజర్ల అసోసియేషన్‌ల ప్రతినిధులు ఒక పారిశ్రామిక శాంతి ఒప్పందంమీదకూడా సంతకాలుంచారు. ఈ ఒప్పందం ప్రకారం 1961 సెప్టెంబర్ 1నుండి ఐదు సంవత్సరాలపాటు కార్పొరేషన్ నిర్వహణలో పారిశ్రామిక ప్రశాంతికి భంగం కలిగించే యెట్టి కార్యక్రమాలకు అందోళనలకు సిబ్బంది పూనుకోదు. మూడేళ్ళతర్వాత అంటే 1964 ఆగస్టు 31 తర్వాత కొనుగోలుధర ఇండెక్స్ సంఖ్య 1961 సెప్టెంబర్ 1 నాటికన్న 10 అంకెలు పెరిగి అంటే కరువుభృతి స్కేళ్ళు అధికారులు మార్చాలి. అదైనా కార్పొరేషన్‌కు పెట్టుబడి మూలధనంమీద 10 శాతం లాభాలువస్తేనే జరగాలనికూడా షరతుఉంది.

కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు విలేఖరులతో మాట్లాడుతూ యీ కొత్త స్కేళ్ళవల్ల వివిధ తరగతుల ఉద్యోగులకు లభించే మొత్తాలు. రైల్వేల్లో ఆ తరగతి ఉద్యోగులకు రెండో పేకమిటీ సిఫార్సుల ద్వారా లభిస్తున్న మొత్తాలకన్న 10రూపాయలు మాత్రమే తక్కువ అని వివరించారు. పైగా 1957 జులైకి ముందు నియమింపబడిన వారికి తరువాత నియమింపబడిన వారికి వేతనాల వ్యత్యాసము యీ పే స్కేళ్ళ సవరణ ద్వారా తొలగింపబడినట్లాయన తెలిపారు. నేడు కుదిరిన ఒప్పందము ప్రకారము రాత్రిపూట షిఫ్టులో పనిచేసే ప్రతి ఉద్యోగికి అదనముగా రోజుకు 30న. పైలు ఇవ్వబడుతాయి. నాల్గోతరగతి ఉద్యోగులకు దినసరి బత్తా 75న. పైనుండి రూపాయికి పెంచబడింది.

ఒప్పందముమీద కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు షుగ్దూం మొహియుద్దీన్, కార్పొరేషన్ సూపర్వయిజర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ. ఎస్. దేవరాజన్‌లు సంతకాలు పెట్టారు.

ప్రస్తుతం ఆర్.టి.సి. లో అమల్లో ఉన్న వేతనాలు 1957జులైలో నిర్ణయమైనవి. ఆ స్కేళ్ళను సవరించాలని నాల్గు సంవత్సరాలుగా ఆర్.టి.సి. సిబ్బంది కోరుతూనేఉంది. ఇప్పుడు కొత్త పే స్కేళ్ళ ప్రకారం రు. 99 తెచ్చుకుంటున్న డ్రైవరుకు రు. 140 (నగరంలో అయితే), రు. 121 (జిల్లా రూట్లమీదఅయితే) లు లభిస్తాయి; అలాగే కండక్టరుజీతం రు. 65 నుండి రు.85(నగరంలో),రు.78(జిల్లాలలో)కి పెరుగుతుంది.

కొత్త పే స్కేళ్ళ ఒప్పందంపట్ల హర్ష సూచకంగా యీ సాయంత్రం ఆర్.టి.సి సిబ్బంది ఊరేగింపుజరిపింది.

అర్జెంటైనాలో ఒకస్కూలుకు 'భారతరిపబ్లిక్' నామకరణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

అర్జెంటైనాలో మూడవపెద్ద నగరము "కార్డోబా" శివార్లలో ఒక పెద్ద పాఠశాలకు యీనెల 11వతేదీన "భారత రిపబ్లిక్" అని నామకరణం చేశారు. ఆస్కూలుకు యీపేరు పెట్టాలని జాతీయ విద్యాసంస్థ తీర్మానించింది

ఈ సందర్భములో ప్రసంగిస్తూ, ఆ విద్యాసంస్థ అధ్యక్షులు భారత నాగరికతను ఘనముగా ప్రశంసించారు. మహాత్మాగాంధి ఒక మహాపురుషుడనీ, అర్జెంటైనా యువజనులు ఆయన జీవితాన్ని ఆదర్శప్రాయముగా పెట్టుకోవాలని ఉద్బోధించారు.

భారత రాయబారి శ్రీ రాంసింగ్ బాల్ భారతదేశముపట్ల స్నేహాభిమానాలు చూపినందుకు అర్జెంటైనా జాతీయ విద్యాసంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు భారతరాయబారి అస్కూలుకు భారతదేశముపై స్పానిష్ భాషలో రచించిన కొన్నిపుస్తకాలను బహూకరించారు.

ఆయుర్వేద విద్యార్థుల సౌకర్యాలు యునాని చదివేవారికి వర్తింపు

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాదు, డిసెం 15

హైద్రాబాదు, వరంగల్ నగరాలలోని ఆయుర్వేద కళాశాలలలో శిక్షణపొందుతున్న విద్యార్థులకుకల్పించబడ్డ సౌకర్యాలను యునాని కళాశాల విద్యార్థులకుకూడ వర్తింపచేస్తూ ఆయావిద్యాసంస్థలకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు పంపింది.

ఆయుర్వేద యునాని వైద్యవృత్తి కళాశాలలలో శిక్షణపొందువిద్యార్థులు జి.సి.ఐ యం. పట్టాలు పొందుటకు వీలుగా ఆ సంస్థలను లీనంచేసుకొనే విషయంలో చర్యలు తీసుకోవలసిందని ఉస్మానియా యూనివర్సిటీ అధికారులకు వ్రాయనిశ్చయించింది.

ప్రభుత్వ నిర్ణయందృష్ట్యా విశ్వవిద్యాలయాధికారులు ఈసందర్భంలో అవసరమైన విషయ పరిశీలన జరిపి సిఫారసులుచేయుటకై ఒకకమిషన్‌ను నియమిస్తారని భావించబడుచున్నది.

వసుధైక కుటుంబం

నవీనయుగ ముఖ్య సమస్యఅని డా॥ రాధాకృష్ణన్ ఉదాటన

బొంబాయి, డిసెంబరు 15

నవీన యుగంలో ముఖ్య సమస్య వసుధైక కుటుంబాన్ని అభివృద్ధిపరచుటేనని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడిచట సంస్కృత విశ్వపరిషత్తు 7వ సమావేశాన్నారంభిస్తూ ఉద్ఘాటించారు.

"కలతమరియు ప్రేరేపణ;కోపము మరియు దౌర్జన్యము; ఆత్మకలవరము మరియు ఉద్దేశ్య ప్రకటనలో సందేహం క్రొత్త విషయాలు ప్రసవవేదనలు. నూతన ప్రపంచంలో మనశక్తి కొలది కృషిచేయాల్సివుంది" అన్నారు డా॥ రాధాకృష్ణన్.

ఏ భాషలోనున్నప్పటికీ ప్రపంచ పురాణాలన్నీ మానవజాతి సొత్తు. వివిధ సంస్కృతుల మతాలు, ప్రజలు ఒకచోటుకు చేర్చబడునట్టి ప్రపంచ పౌరస్వత్వాన్ని పొందుటకు మనము యితరుల ఉద్దేశాలను, సిద్ధాంతాలను సహించుటకు నేర్చుకోవాలి.

సంస్కృత సంబంధ సంస్కృతి సమస్త మానవాళికిచెందినది. నవీన యుగానికి అది తగినట్టిది. భేదాలను సృష్టించి నానాత్వంలో ఏకత్వాన్ని సాధించుట భారత ఉద్దేశం కాదు. భేదాలున్నా ఐక్యతను సాధించుట భారత అభిమతం. ప్రపంచ అగ్రరాజ్యాలు సహకారాన్ని కలిగియుండాలని మనము వాదించుటకు మన సంప్రదాయమే కారణము" అని డా॥ రాధాకృష్ణన్ చెప్పారు.

"పశ్చిమదేశాల సంప్రదాయంమన సంప్రదాయానికి కొంత భిన్నమైనది ఆ దేశాల సంస్కృతి ఏదో ఒకదానిలో నమ్మకము కలిగియుంది కాని రెంటిలో కాదు. జడాయిజం ఉన్నప్పుడు యితరులను సహించలేదు. క్రైస్తవ మతము రాగానే రెండూ ఘర్షణ పడినవి. ఈ రెండువర్గాలు పశ్చిమ సంప్రదాయాల ప్రతిబింబాలు. ఈ రెండు వర్గాలు ఒకదానితో నొకటి ఘర్షణపడుతూ అణ్వస్త్ర యుద్ధము వరకు తెచ్చాయి. మన సంప్రదాయాలను ప్రపంచము అనుసరించకున్న దాని భద్రతకే ముప్పు వాటిల్లగలదు. ప్రపంచ మోక్షానికి భారతదేశము యెప్పుడూ గొప్ప పథకాలపై నమ్మకముంచలేదు. భారతీయులు ఏదో ఒక గొప్ప శక్తియున్నదని, భావిస్తారు. ఈ ప్రపంచాన్ని నడిపేదంతా అట్టి శక్తియే దాని తెలుసుకొనుటకే మతాలు" అన్నారు డా॥ రాధాకృష్ణన్.

సంస్కృత ప్రాముఖ్యమును నొక్కి చెబుతూ అది అన్ని విధాల సాహిత్యాన్ని కలిగియున్నదని వివరించారు. సంస్కృతము హిందువులది మాత్రమేననుకొనరాదు. అందరూ నేర్చుకోదగినది యీ భాష. హిందువులు కాని తూర్పు దేశాల వారు యెందరో సంస్కృతములో ప్రావీణ్యమును సంపాదించారని డా॥ రాధాకృష్ణన్ తెలిపారు.

తిరిగి మార్చిలో పార్లమెంటు తుదిసమావేశం

రాజ్యసభ శీతాకాల సమావేశం వాయిదా: ప్రతిపక్షం వాకౌట్ సంఘటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

రాజ్యసభ సమావేశం నేడు కాలనిర్ణయంలేకుండా వాయిదా పడడంతోపార్లమెంటు శీతాకాల సమావేశాలు ముగిశాయి.

లోకసభ సమావేశాలు గత శుక్రవారంనాడే పూర్తి అయ్యాయి.

ప్రస్తుత పార్లమెంటు తుది సమావేశం వచ్చే మార్చి 12 న యే ర్పాటు కాగలదు. ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతిప్రసంగిస్తారు. ఈ సమావేశంలో కొన్ని మిగిలి ఉన్న బిల్లుల పరిశీలన కొత్త పార్లమెంటు సమావేశం జరిగేవరకూ ఖర్చు పద్దుల ఆమోదం జరుగుతుంది ఈ మార్చి సమావేశంలోనే మూడో పైనాన్స్ కమిషన్ నివేదిక ప్రవేశ పెట్టబడ గలదట.

రాజ్యసభలో నేడు కొన్ని చట్టబద్ధ అధికారాలతో మైనార్టీల ప్రయోజనాల సంరక్షణకు బాధ్యత వహించే శాశ్వత మైనార్టీల కమిషన్ ఏర్పాటును కోరుతూ శ్రీ భూపేష్ గుప్త (కమ్యూ) తెచ్చిన అనధికార తీర్మానం తోరిసివేయ బడింది. ఈ తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ హోంశాఖ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ ఇది చాలా చిలిపి తీర్మానమే కాక జాతీయైక్యతకు భంగకరమైనప్రమాదకర తీర్మానమన్నారు. కొందరు సభ్యులు విమర్శించినట్లు యిది ఎన్నికలలో ఓట్లు సంపాదించడానికి ఎత్తుగడ కావచ్చు కూడా అని పేర్కొన్నారు.

ఉదయం శ్రీ భూపేష్ గుప్త తదితర ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ జరిపి తిరిగి సమావేశానికి హాజరు కాలేదు. కాగా ఈ బిల్లును పూర్తి వ్యతిరేకత చూపుతూ కాంగ్రెసు సభ్యులే చర్చించారు.

మంగళవారంనాడు రాజ్యాంగసవరణ బిల్లుపై ఓటింగ్ సందర్భంగా డిప్యూటీ చైర్మన్ శ్రీ కృష్ణమూర్తి రావు ఓట్ల సంఖ్యను సరిదిద్దడం పట్ల నిరసన సూచకంగా నేడు రాజ్యసభలో ప్రతిపక్షం వాకౌట్ జరిపింది.

ఆ రాజ్యాంగసవరణబిల్లుకు ఒక ప్రతిపక్ష సవరణపై ఓటింగ్ ఫలితం 26 ఓట్లు అనుకూలం, 135 ప్రతికూలము కాకుండా 15 అనుకూలం 134 వ్యతిరేకం అని సర్దిన సంఖ్యను నేడు డిప్యూటీ చైర్మన్ ప్రకటించారు. సవరణపై ఓటింగ్ సమయములో కొందరు కాంగ్రెస్ వారు తాము పొరబాటున సవరణకు అనుకూలముగా ఓటు చేశామని తెలుపుకొనడంవల్ల యీసవరణ జరిగిందట.

ఆదిమజాతి అందగత్తెల అమ్మకంవ్యాపారం

పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నా లాభం లేకుండా ఉందని శ్రీ రాఘవయ్య

హైద్రాబాద్, డిసెంబర్ 15

ఆదిమజాతుల విచారణ సంఘాధ్యక్షుడు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనసందర్భంగా లింగాల ఆదిమజాతి కేంద్రంలో అందమైన ఆదిమజాతి యువకులు వ్యాపార వస్తువులుగా అమ్ముబడుతుండడాన్ని గమనించినట్లు చెప్పారు. 18 నుండి 25 సంవత్సరాల వయస్సులోని ఆదిమజాతి అందగత్తెలను కొందరు బ్రోకర్లు తీసుకుపోయి పంజాబులో రు. 1600 నుండి రు. 3 వేల వరకూ వారిని అమ్ముతున్నారట.

ఈ వ్యాపారాన్ని గురించి స్థానిక పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎట్టి చర్యలూ గైకొనబడలేదని శ్రీ రాఘవయ్య అన్నారు.

శ్రీ రాఘవయ్య కమిటీ 11 జిల్లాలలో పర్యటించింది యీ నెలలోనే నివేదిక అందజేయాలిసి ఉంది గాని దాని గడువు వచ్చే నెలాఖరువరకు పొడిగించబడింది. శ్రీ రాఘవయ్య కమిటీ నేడు రాష్ట్రాధికారులతో కూడా చర్చలు జరిపింది.

అస్పృశ్యుల్లోనే అస్పృశ్యులున్నట్లు శ్రీ రాఘవయ్య తెలుపుతూ మాదిగలో తమకన్న అస్పృశ్యులుగా పరిగణించే డొక్కల జాతిని గురించి తెలిపారు. డొక్కలవారు మాదిగలతో సమానముగా కూర్చోరాదట; వారు మంచాలువాడరాదు, చెప్పులువేసుకోరాదు, పాడెకట్టి శవాన్ని మోసుకుపోరాదట. ఈ డొక్కలవారు కాస్త డొక్క శుద్ధి కలిగి ఉండి మాదిగల ఇంట పండితుల స్థాయిలో ఉండడము కూడా కద్దు అని ఆయన అన్నారు.

సూర్యాపేటలో క్రైస్తవ మహాసభ

నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుని అధ్యక్షతన

నల్లగొండ, డిసెం 15

రాష్ట్ర క్రైస్తవ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన యీ నెల 10 న సూర్యాపేటలోని బాప్టిస్టుమిషన్ ఆవరణలో జరిగిన ఒక మహాసభకు నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సభను ప్రారంభించారు. రాష్ట్ర క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ డి. వి. దేవేందర్ ముఖ్య అతిథులకు స్వాగతంచెప్పి క్రైస్తవులు యెదుర్కొంటున్న యిబ్బందులను వివరిస్తూ వారు సహకార పద్ధతులలో వ్యవసాయ క్షేత్ర మేర్పాటు చేసుకొనుటకు తోడ్పడవలసిందని అభ్యర్థించారు. సంస్థ కార్యదర్శి శ్రీ సి. ఏ. ఆదం అందచేసిన నివేదికలో చర్చిలను గురించి ప్రస్తావించి వీటికి చెందిన 18 లక్షల మంది కాంగ్రెసు అభ్యర్థులకే ఓట్లువేస్తూ గాంధీజీ ఆశయాల ప్రకారము కాంగ్రెసును బలపరచుటకు సంసిద్ధులై వున్నారని వివరించారు. శ్రీ రామకృష్ణా రెడ్డి (మున్సిపల్ కౌన్సిలర్) సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరావు శ్రీ యడ్ల గోపయ్య గుప్త సభలో ప్రసంగించారు. వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో క్రైస్తవులకు అవసరమైన సహాయసహకార్యాలు కల్పించబడతాయన్నారు. సభాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి (పరిషత్తు అధ్యక్షులు) ప్రసంగించారు. అక్కడ నెలకొల్పబడ్డ స్థానిక శాఖా సంఘానికి శ్రీయుతులు ఎ. మాన్యుయల్, జె. డేనియల్ ప్రభృతులు అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైనారు.

ఎలిజబెత్‌విల్ సమితి కైవసమైన సూచన

బ్రిటన్, అమెరికాల శాంతి పాఠాల వల్లవేత

సూయజ్, క్యూబా వ్యవహారాల్ని ప్రపంచం మరువకముందేనా?

హైద్రాబాద్, డిసెం 15

సూయజ్ వ్యవహారంలోను క్యూబా వ్యవహారంలోనూ తాము ఎలా ప్రవర్తించినదీ ఇంకా విస్మృత చరిత్ర కాకమునుపే ఈనాడు గోవా సమస్యను ప్రస్తావించి బ్రిటన్, అమెరికాలు సంప్రదింపులను సూచిస్తూ శాంతి పాఠాలు వల్లించడం హాస్యాస్పదమని పి. ఎస్. పి. జాతీయ కార్యవరసభ్యుడు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి (ఎం.పి) నేడిక్కడ ప్రకటించారు. గోవాపై సైనికచర్యఒక్కటే గత్యంతరమన్నారు. భారత ప్రభుత్వం ఇప్పటికీ తక్షణ చర్యలకు పూనుకోనందుకాయన తీవ్రంగా విమర్శించారు.

సూచన

షోంబే దళాలు గ్రామాలకు ఉపసంహరింపబడుతున్నవా?

న్యూయార్క్, డిసెంబరు 15

ఐక్య రాజ్య సమితికి కటాంగాలోఎట్టి ఆటంకాలులేకుండా స్వేచ్ఛగా రాకపోకలు, సమాచారప్రసార సౌకర్యాలూ లభించడానికిగాను చిట్టచివరి ప్రయత్నముగా సమితి సేనాధ్యక్షవర్గము తీసుకుంటున్న చర్యలు సఫలమౌతూ ఒక ప్రధాన ఎలిజబెత్‌విల్ స్థావరము సమితి వశమైందని యీ రాత్రి ప్రకటించబడింది.

నిన్నరాత్రి 10 గంటలనుండి సమితి నూతన చర్యలు ప్రారంభము కాగా సమితి పక్షాన ఎట్టి నష్టాలూ లేకుండానే ఒక ప్రధాన స్థావరము వశమైనట్లు తెలిసింది. అయితే ఆ సావరమేదో ప్రకటింపబడలేదు.

కటాంగాలో సమితి యుద్ధము ప్రారంభించి నేటికి 11 దినాలు. ఇప్పుడు కటాంగా ప్రత్యేకతను రద్దుచేసే లక్ష్యముతో సమితి సాగిస్తున్న పోరాటములో 5వేల మంది సైనికులు పాల్గొంటున్నారు.కటాంగా సైనికులు 28 మంది చనిపోయినట్లు 278 మంది గాయపడినట్లు ఎలిజబెత్‌విల్‌లోని రెండు ఆసుపత్రులనుండి ప్రకటింపబడింది.

బ్రిటిష్ విదేశీ అధీన ప్రాంతమైన ఉత్తర రొడేషియాలోని ఎన్‌డోలా స్థావరంగా కటాంగా విమానాలు వచ్చి ఎలిజబెత్‌విల్‌లోని సమితి కేంద్రాలపై దాడి చేసి పోతున్నాయనీ ఆ విమానాల్ని నడిపేవారిపేర్లు సమితి వద్ద ఉన్నాయనీ కాగా యీ పరిస్థితిపై సమితి బ్రిటన్‌కు తీవ్ర ఆక్షేపణ తెలుప దలిచిందనీ ఈ రాత్రి వెల్లడింపబడింది.

రొడేషియా స్థావరంగా కటాంగా విమానాలు దాడులు జరుపుతున్న పరిస్థితిని బ్రిగేడియర్ రాజాతో సమితి సేనాని జనరల్ మెకోన్ నేడు చర్చించారు. బ్రిగేడియర్ రాజా పరిస్థితి యావత్తు అదుపులో ఉన్నట్లు తెలిపారట.

తమ దళాలు గ్రామాలలో పోరాటం ప్రారంభిస్తాయని నేడు షోంబేఒక ప్రకటనచేశాడు. అంటేషోంబేదళాలు ఎలిజబెత్‌విల్‌నుండి ఉపసంహరింపబడుతున్నట్లు అభిజ్ఞవర్గాలు ఊహిస్తున్నాయి.

షోంబే, అదౌలాల మధ్య సంప్రదింపులకు అవకాశాల్ని సమకూర్చవలసిందిగా అమెరికా ప్రభుత్వం కాంగోలోని అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి ఎడ్మండ్ మలియన్‌కు ఉత్తర్వులు పంపినట్లు కూడా తెలుస్తున్నది సమితితో యుద్ధాన్ని విరమిస్తానని షోంబే కెన్నెడికి లేఖవ్రాసిన తదుపరి, యీ ఉత్తర్వు పంపబడినట్లు కూడా తెలుస్తున్నది.

గోవాలో గెరిల్లా ఉద్యమ విజృంభణ

మళ్ళీ సరిహద్దులు దాటివచ్చి పోర్చుగీసు సైనికుల దౌర్జన్యం

బెల్గాం, డిసెంబర్ 15

కార్వార్ సరిహద్దు సమీపంలోని గోవా సిత్తా గ్రామంలోకి ప్రవేశించి నిన్న కొందరు పోర్చుగీసు సైనికులు భారత పటాలాల ఆనుపానులు తెలుప నిరాకరించిన ఒక గ్రామస్తుని తీవ్రంగా హింసించి భారత పోలీసు దళం వచ్చేలోగానే పారిపోయారు. గోవా సమస్య తీవ్రతరమౌతున్న యీపరిస్థితుల్లో ప్రధానినెహ్రూ సరైన నిర్ణయానికి రాగలరనీ ఈక్లిష్టత నెదుర్కోడానికి ఇండియా పట్ల విశ్వాసపాత్రంగా వ్యవహరించడం అత్యవసరమనీ బెల్గాం బిషప్ రెట్ రెవరెండు డా॥ జె. రోడ్రిగ్యూస్ నేడు విజ్ఞప్తి చేశారు.

గోవా సమస్య అనుకూల పరిష్కారానికై చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుపబడ్డాయి. ప్రధానినెహ్రూ శాంతివారి కాబట్టి సైనికచర్య తీసుకోడం సిద్ధాంత వ్యతిరేకమే కావచ్చుగాని పోర్చుగీసువారివంటి ముష్కరులకు బుద్ధిచెప్పడానికి సైనిక చర్యకు నిర్ణయించడమే నెహ్రూకు కూడా తప్పనిసరిఅవుతుందని బిషప్ అన్నారు. ఈబిషప్ ఒకసారి బెల్గాంనుండి గోవా వెళ్ళగా ఆయనను కూడా పోర్చుగీసువారు బంధించి మూడు గంటల పాటు నానా ప్రశ్నలూ వేశారట. అన్నిరికార్డుల్ని పత్రాల్ని తగులబెట్టాలని గోవా అధికారులు ఆదేశిస్తున్నారు. వారు భూదర్శ విధానాల్ని అనలంబించకుండా జాతీయవాదులు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు కూడా.

ఒక ఒప్పందము ప్రకారం పోర్చుగల్ భద్రతకు తానుబాధ్యతవహించి ఉన్నట్లు బ్రిటన్ ప్రకటించిందంటూ నేడు గోవాలోని పత్రికలు ఒక వార్తను ప్రధానంగా ప్రచురించాయి. గోవాకు ఫైటర్ విమానాలు తెప్పించబడగలవనికూడా ఒక వార్తచేరింది. రావన్‌లోను తెరెఖోల్‌లోను పోర్చుగీసు బలగాలు అధికము చేయబడుతున్నాయి. డిసెంబరు 14న వోనా అనుచోట ఒక వంతెన కూల్చబడినట్లు ధ్రువపడింది.

గోవాలో అధికారపూర్వకమైన అనుమతి పత్రంతోనే 8వ తేదీన ప్రవేశించిన శ్రీమతి లారాడిసౌజానుగూఢచారిత్వ నేరంక్రింద సైనిక న్యాయస్థానములో విచారించి 28 సంవత్సరాలు శిక్ష విధించడానికి గోవా అధికారులు తలపెడుతున్నట్లు యిక్కడికి నేడు వర్తమానం చేరింది.

గోవాసంరక్షణకై అదనముగాఎన్నికావాలంటే అన్ని దళాలు రప్పింపబడుతాయని గోవా గవర్నర్ జనరల్ విలేఖరులకు చెప్పాడట. మాయెం అనుచోట గోవా జాతీయవాదులు ఒక

(చివరి పేజీచూడుడు)

రష్యా అధ్యక్షుడు బ్రెజ్నేవ్ ఆగమనం

పాలం విమానాశ్రయంలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

భారతదేశ పర్యటనకై వచ్చిన రష్యా అధ్యక్షుడు లియోనిడ్ బ్రెజ్నేవ్‌కు యీవేళ న్యూఢిల్లీలో ఘనమైనస్వాగతం ఇవ్వబడింది. శాంతి స్నేహ సుహృద్భావాల పర్యటనగా బ్రెజ్నేవ్ తన పర్యటనను గురించి ప్రస్తావించాడు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్॥ ప్రధాని శ్రీ నెహ్రూ ఇతర ఉన్నతాధికారులు బ్రెజ్నేవ్‌కు స్వాగతమిచ్చారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తన స్వాగతోపన్యాసంలో "ప్రపంచ శాంతిస్థాపనకై మావ్యాదయపూర్వక సహకారం మీకెల్లప్పుడూ ఉండగలదని ప్రకటించారు. ఈప్రకటనకు ఎల్లరూ హర్షధ్వానాలు కావించారు.

కృతజ్ఞతలు తెలుపుతూ బ్రెజ్నేవ్ తన భారత పర్యటన ద్వారా భారత నాయకులతోను, ప్రజా ప్రముఖులతోను తాను జరుపగల చర్చలు రష్యా ఇండియాల ఇరుగుపొరుగు స్నేహ సంబంధాల అభివృద్ధికి దోహదపడగలవని ఆశిస్తున్నట్లు తెలిపాడు.

తరువాత ఓపెన్‌కారులో డా॥ రాధాకృష్ణ, ప్రధాని నెహ్రూలతో కలిసి బ్రెజ్నేవ్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళాడు. దారి పొడుగునా ప్రజలు స్వాగతమిచ్చారు.

భారత విమాన శాఖ జెట్ విమానాలు గౌరవపూర్వకంగా ఎదురేగి బ్రెజ్నేవ్ ప్రయాణం చేస్తున్న విమానాన్ని వెంట కొనితేగా ఆ విమానం సరిగా 3 గంటలకు పాలం విమానాశ్రయంలో దిగింది. బ్రెజ్నేవ్ విమానం నుండి బయటకు రాగానే 21 శతఘ్నులు ప్రేల్చబడ్డాయి. తరువాత పరిచయాలు. గౌరవ వందనాలూ జరిగాయి.

తిరుమలగిరిలో 13వ తెదీరాత్రి రు. 3 వేల సొమ్ముచోరీ

హైద్రాబాదు, డిసెం 15

తిరుమలగిరిలో డిసెంబరు 13వ తేదీరాత్రి శ్రీ పరాస్మల్ అను నాతనిఇంట దొంగలుపడి ఇంట్లోవారిని చావమోది రు. 3 వేలు విలువగల ఆభరణాలు ఇతర వస్తువులు చేజిక్కించుకొని పారిపోయారు.

దొంగలు ఆరాత్రి ఇంట్లోకిఎలాగో ప్రవేశించ గలిగారు. అందరూ నిద్రపోతుండగా లోనప్రవేశించిన దొంగలు తమవారి చక్కబెట్టు కుంటుండగా ఇంట్లోవారులేచారు. వెంటనే శ్రీపరాస్మల్‌ను, ఆతని కుమారుని, ఇతరులను దొంగలు తమవద్దనున్న కర్రలతోచావమోది 3 వేలు విలువచేసే సొమ్ముతో వెళ్ళిపోయారు.

పోలీసు కమిషనర్, క్రయిమ్స్ విభాగం డిప్యూటీ కమిషనర్, శాంతిభద్రతలశాఖ డిప్యూటీ కమిషనరు, క్రయిమ్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్‌లు నేరం జరిగిన ప్రదేశానికివెళ్ళి పరిశీలించారు. నగర సెంట్రల్ క్రయిం స్టేషన్ వారుదర్యాప్తు ప్రారంభించారు.

(ఎ.ఎన్.ఎస్.)

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్.

1962 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

చోటర్సు, తలాన్‌ఘర్‌లు, ఐస్‌క్రీం బూత్‌లు, పాన్‌దుకాణాలు, బేకరీలు, తెరుకు పానకం, స్టాళ్ళు మున్నగువాటికై వేలంపాటలో సమోదుకు

నేడే ఆఖరిరోజు

1961 డిసెంబర్ 17 తర్వాత వేలం జరుగును

లాటిన్- అమెరికన్
ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్
మాంటెవిడియోలో ఉరూగ్వే, డిసెంబర్15

లాటిన్- అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌ను యేర్పాటు చేయుటకు యిష్టమును తెలుపుతూ 7 దేశాల ప్రతినిధులు మొన్న సంతకాలుచేశారు. అసోసియేషన్ జనవరి 2 నుండి ప్రారంభింప బడుతుంది. అర్జెంటైనా, బ్రాజిల్, చిలీ, మెక్సికో, పెరూ, ఉరూగ్వే దేశాల ప్రతినిధులు నిన్న సంతకాలు చేశారు.

హోమియోపాడియాస్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్‌లో (హిందీ)
18 వ వారం
కృష్ణా
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30.
6 వ వారం:
సైదియా- బారంగాబాద్.
నేటి నుండి:
సిటీ- రాయ్‌చూర్
తదుపరిమార్పు: సుందర్ -ఖమ్మం
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

రోడ్ల అభివృద్ధికి రోడ్ బోర్డు

యేర్పాటుచేయాలని అస్సాం చీఫ్ ఇంజనీర్ సూచన

పాట్నా, డిసెంబర్ 15

దేశములో రోడ్లసర్దతని శాస్త్రీయంగా అభివృద్ధిపరచుటకు రోడ్డు రవాణాకై బడ్జెట్లలో అధిక మొత్తాలను కేటాయించి, అఖిలభారత ఇంజనీర్ల సర్వీసును పునరుద్ధరించి, ఒక రోడ్ బోర్డును యేర్పాటుచేయాలని అస్సాం చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. బారువా సూచించారు.

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 26 వ సమావేశములో నిన్న ఇచట అధ్యక్షోపన్యాసమిస్తూ భారతదేశంలో రోడ్డు రవాణా తగు ప్రగతిని సాధించలేదని, రోడ్డు రవాణాను అభివృద్ధి పరచి ప్రపంచంలో భారతదేశానికి గౌరవ స్థానం కలిగించుటకు కృషిసల్పాలని శ్రీ బారువా అన్నారు.

సమావేశంలో దేశం నలుమూలల నుండి దాదాపు 500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ప్రస్తుతమున్న రోడ్లను బాగు చేయుచు, అదనముగా మంచిరోడ్లను నిర్మించుట మనదేశానికెంతో అవసరం. ఇదివరకటికన్న యిపుడు రోడ్డురవాణాపై అధికంగా శ్రద్ధచూపాల్సిన అవసరమేర్పడింది. ఇప్పుడు తగు చర్యలు తీసుకోకున్న మనదేశంరోడ్డు రవాణాలో వెనకబడి పోగలదని ఆయన హెచ్చరించారు.

బిహార్ గవర్నర్ డా॥ జాకీర్ హుసేన్ ప్రారంభోపన్యాసమిస్తూ రోడ్ల ప్రణాళిక గ్రామాలను, నగరాలను దృష్టిలో పెట్టుకొని తయారు చేయాలన్నారు.

సమావేశ సందర్భమున ఒక సాంకేతిక ప్రదర్శన గూడ యేర్పాటుచేయబడింది.

శివ మహత్తర వారము
శేఖర్ ఫిల్మ్స్
చిన్నన్న శపథం
(తెలుగు)
దర్శకత్వం: టి. ప్రకాశరావు.
తా: బి. సరోజాదేవి, జెమినీగణేశన్, నంబియార్.
కమల్ తదుపరి మార్పు: రాజరాజేశ్వరి
హైదరాబాద్. వరంగల్
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రేక్షకులు పత్రికలు అద్భుతముగా పొగడుచున్నారు.
న్యూ ప్రెసియస్ పిక్చర్స్
జిందగీ పెహ్‌చాన్

తారాగణం:
మీనాకుమారి
రాజేందర్ కుమార్
జయంత్
ఆగ
నాజ
ప్రతిమాదేవి
జీవన్‌కళ
దర్శకత్వం: ఎస్. బెనర్జి
సంగీతం: దత్తారాం
కథ: కమల్ అమ్రోహి
లిబర్టీ- బషీర్‌బాగ్ ప్రకాష్- మంగల్‌హాట్
నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
సోమవారము నుండి ప్రతిరోజు 3-30 కు మ్యాటినీ.
మనోహర్- సికింద్రాబాద్
నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!

ఇంపైన వినోదము నిచ్చు ఉత్తమ చిత్రము
హైదరాబాద్ మూవీస్ వారి:
పెళ్లికాని పిల్లలు
(తెలుగు)
తా: జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హర్‌నాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మినీ ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.
సంగీతం: వేణు.
సాగర్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ వరంగల్ రాధాకృష్ణ మహబూబ్‌నగర్
—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

హైదరాబాదు ఎ

ఆదివారం డిసెంబర్ 17

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 "అమరవాణి", 7-45 వి. వి. శ్రీఖండే: ఖయాల్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్‌టూన్స్, 8-35 సుబద్ధ సంగీతము 8-45 పిల్లలకుపాటలు 9-00 "బచ్చోం కేలియే", 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానం, 12-40 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1.50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 విజయవాడవలె, 4.00 క్రికెట్ వ్యాఖ్యానం, 5-10 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడశ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 లలిత సంగీత కచేరి (విజయవాడనుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లంలో, 9-45 వి. వి. శ్రీఖండే: ఖయాల్, 10-00 వాద్యబృందం, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 మంచాల జగన్నాథరావు: వీణ, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 10-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైదరాబాద్ ఎ వలె, 5-10 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ముత్తయ్య భాగవతర్ కృతులు: నిలయ విద్వాంసులు, 9-15 డాక్టర్ సుకుమార్ సేన్ "టాగూర్ అండ్ ఫోక్‌లోర్" ఆంగ్ల ప్రసంగమునకు తెనుగు నాయని సుబ్బారావు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 "అమరవాణి", సంస్కృత కార్యక్రమము, 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: నేదునూరి కృష్ణమూర్తి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము. 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానం, 12-40 వి విజయలక్ష్మి, 1-00 బిస్మిల్లా ఖాన్, బృందం శహనాయ్, 1-30 కదంబం, 1-50 తె-వా, 2-00 క్రికెట్ వ్యాఖ్యానం, 3-00 భువన విజయము నాటిక రచన: దామెర రాజగోపాలరావు, 4-00 క్రికెట్ వ్యాఖ్యానం, 5-10 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత-శ్రోతలుకోరినపాటలు, 8-00 లలిత సంగీతము (అహూతుల సమక్షమున) నిర్వహణ: రజని, 9-00 అం-వా, 9-15 గీతమంజరి, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 వాద్య కదంబం 10-00 వి.విజయలక్ష్మి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఉపాధ్యాయ సంస్థల కార్యకర్తలకు శిక్షణ

విజయవాడలో

విజయవాడ, డిసెం 15

విద్యార్థులు చిన్నపిల్లలుగా వున్న సమయములో వారిని తీర్చి దిద్దటంలో ఉపాధ్యాయుల బాధ్యత ఎక్కువగా ఉన్నదనీ వారు స్వార్థ రహితముగా వారిసేవలను దేశానికి అంకితం చేయాలని జిల్లా కలెక్టర్ డా. రాంకేవేపా ఇక్కడ జరిగిన ఉపాధ్యాయుల సంఘాల కార్యకర్తల శిక్షణశిబిరానికి అధ్యక్షతవహిస్తూ సలహాఇచ్చారు.

అఖిలభారత విద్యాసంస్థల సంఘ సమాఖ్య ఆధ్వర్యమున గాంధీనగరములోని హిందూ హైస్కూలులో ఈ శిబిరము రెండు రోజులపాటు నిర్వహించబడినది. ఉపాధ్యాయులు సంఘాల కార్యక్రమాలు విద్యా విధానము మొదలయిన సమస్యలను ఇందులో చర్చిస్తారు. శ్రీ వెంపటి పురుషోత్తం ఎమ్ ఎల్. సి. స్వాగతము యిచ్చారు.

అమెరికా జాతీయ విద్యా సంస్థ సహాయ కార్యదర్శి డా॥ ఆప్పీ ఈ శిబిరాన్ని ప్రారంభించినారు. ఆయన తన ప్రసంగములో అమెరికా- భారత దేశాలకుగల అనేక పోలికలను వివరించినారు. విద్యాభివృద్ధికి 1950 నుంచి నేటివరకు తీసుకొన్న కార్యక్రమాలను తెలియజేస్తూ 1957లో జాతీయ విద్యా సంఘము స్థాపించారని దాని సభ్యత్వము 1964 వాటికి ఒక లక్షకు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

డా॥ వేపా ఉపాధ్యాయులను పూర్వమునుంచి ఆచార్యులుగాను, పండితులుగాను, గౌరవించటం మన దేశములో ఆచారముగా వస్తున్నదని విద్యార్థులకు-ఉపాధ్యాయులకు మధ్యగల గురుశిష్య సంబంధాలు పెంపొందవలెనన్నారు. పిల్లలపై వారి పలుకుబడి ఎంతగానో పనిచేస్తూ వున్నందున స్కూళ్ళలో క్రమశిక్షణ రాహిత్యము మొదలగునవి ఉత్పన్నమైనవంటే ఉపాధ్యాయులబాధ్యత ఎక్కడో లోపించి వుండవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

శిబిరపోషకుడు శ్రీ వి. ఆర్. జి. కె యం. ప్రసాద్ బహదూర్ సదస్యులకు స్వాగతము చెప్పినారు. శిబిరము ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వెంపటిపురుషోత్తం కృతజ్ఞతలందచేశారు.

సికింద్రాబాదు పోస్టుమన్ విరాళం

సరిహద్దులలోని గస్తీ సైనికుల కొరకు

హైదరాబాదు, డిసెం 15

సికింద్రాబాదులోని పోస్టుమన్ మహ్మద్ అక్బర్ ఖాన్, 1960 జులై నెలలో జరిగిన సమ్మె సమయములో పనిచేసినందుకు తనకు మంజూరయిన 6 రోజుల వేతనాన్ని గోవా సమీపంలోను హిమాలయ పర్వత సరిహద్దులలోను ఇప్పుడు కాపలాపూచిన సైనిక దళాలకొరకు విరాళమివ్వనిశ్చయించినట్లు ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్‌కు తెలియచేశాడట. ఇతని ఆరురోజుల జీతం సుమారు రూ. 2 లు వుంటుంది.

భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతివ్యక్తి దేశరక్షణకయి ఆన్ని విధాలతోడ్పడాలన్న అభిప్రాయాన్ని అక్బర్ ఖాన్ వెల్లడించాడు.

—...—

బ్రిటన్‌నుంచి 12,00లక్షలపౌండ్ల విమానాలూ, విమాన పరికరాల ఎగుమతి

లండన్, డిసెం 15

1961 మొదటి పదినెలల్లో బ్రిటన్ నుంచి పౌ 12,90,00,000 విమానాలూ విమానపరికరాలూ ఎగుమతిఅయినవి.

అక్టోబర్‌లో పౌ. 1,05,00,000 విమానములూ విమాన పరికరాలూ ఎగుమతి అయినవి. అంటే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మొత్తము 120,80,00,000 ల విమానాలూ, విమానపరికరములూ ఎగుమతి అయినవి ఈ మొత్తంలో పౌ. 42,70,00,000 లు విమానాల ఇంజన్‌లపల్ల వచ్చినది.

వచ్చే మార్చిలో క్రీడాకారుల మహాసభ

అఖిల భారత క్రీడల మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, డిసెం 15

"ఈ సంవత్సరపు ఉన్నతశ్రేణి ఆటగాండ్రిను" గౌరవించడానికి అఖిల భారత క్రీడాకారుల మహాసభను 1962 మార్చిలో జరపాలని అఖిల భారత క్రీడల మండలి సిఫార్సు చేసింది.

ఒక్కొక్క ఆటలో ఉన్నత శ్రేణి ఆటగాళ్ళ నిర్ణయము అందుకు సంబంధించిన సమాఖ్య చేస్తుంది. ఆ మహాసభ కార్యక్రమములో ముఖ్యాంశం ఆరోజు ఉదయము అఖిలభారత క్రీడల మండలి సభ్యులతో చర్చలు, సాయంత్రము స్వాగతసభ, సన్మానాలు. మండలి అధ్యక్షుడు పాటియాలా మహారాజా ఆనాటి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇంచుమించు అదే సమయములో రాష్ట్రక్రీడల మండళ్ళు, జాతీయ క్రీడల సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశము ఏర్పాటు చేసి క్రీడలఅభివృద్ధికిసంబంధించిన వివిధసమస్యలను చర్చించాలనికూడా ఈ సమావేశము సూచించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ క్రింది సభ్యులతో కూడిన సంఘము రూపొందిస్తుంది. హెచ్. హెచ్. పాటియాలా మహారాజా, శ్రీమతి రాజకుమారి అమృత కౌర్, శ్రీ పి. యన్. కిర్పాల్, శ్రీ ప్రేమ్‌ఘాటియా, శ్రీ యన్. యన్. వాంఛూ, ఇకముందు భారతీయ క్రీడాకారుల జట్లు విదేశ పర్యటనలకు వెళ్ళాలన్నా విదేశ జట్లు భారతదేశానికి రావాలన్నా (ఆర్థిక సహాయము కోరినా కోరకపోయినా) కేంద్రమంత్రిత్వశాఖఅనుమతిచేముందు ఈమండలికి తెలియచేయాలని, అత్యవసర సందర్భాలలో వ్యవధి లేకపోతే పాటియాలా మహారాజా, రాజకుమారి అమృతకౌర్, శ్రీ పి. యన్. కిర్పాల్ సభ్యులుగాగల ఉపసంఘానికి తెలియచేయాలన్నారు.

గుల్‌మార్గులో శీతాకాలపు క్రీడల కేంద్రము నెలకొల్పాలని సూచిస్తూ జనరల్ కె. యస్. తిమ్మయ్య అందచేసిన నివేదికను పరిశీలించి గుల్‌మార్గులో తగిన అవకాశాలు చేకూరేవరకూ వేచివుండాలని నిర్ణయించారు.

రాజఘాట్ సమీపములో "క్రీడల గ్రామము"కోసము యిప్పుడు సిద్ధంగా వున్న 133 ఎకరాల స్థలాన్ని విద్యామంత్రిత్వ శాఖ వెంటనే తీసుకోవాలనీ, ఈ భూమి వినియోగముగురించి అంతకు ముందు పాటియాలా మహారాజా, జనరలు కె.యస్. తిమ్మయ్య, శ్రీ యన్. యన్. వాంఛూ, శ్రీ ప్రేమ్ కిర్పాలులతో నెలకొల్పిన సంఘము పరిశీలిస్తుందని సిఫార్సుచేశారు. మొదట్లో యిందుకు కేటాయించిన భూమి 133 ఎకరాలకు తగ్గడానికి కారణమేమిటో కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరా మంత్రిత్వ శాఖ నుంచి తెల్పుకుని మొదట కేటాయించిన స్థలము పూర్తిగా లభించేట్లు చూడాలన్నారు.

పాఠశాలలలో బాక్సింగు ప్రవేశపెట్టడము హానికరము కాకపోయినా, జూడోఆటనే పాఠశాలల్లో ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలఆటలసమాఖ్య వారు అట్టి క్రీడల పోటీలు రాష్ట్రస్థాయిలో నిర్వహించే విషయమై శ్రద్ధ వహించాలనీ, జూనియర్ ఛాంపియన్ షిప్పు పోటీలను జాతీయ క్రీడల సమాఖ్యలు నిర్వహించాలనీ, సిఫార్సుచేస్తూ, ధనసహాయముకోసము ఆ సమాఖ్యచేసిన అభ్యర్థనను తిరస్కరించారు. జాతీయ ఛాంపియన్‌షిప్పు పోటీలో పాల్గొనే విద్యార్థులపై ఎట్టి ఆంక్షలూ విధించరాదని కేంద్రవిద్యామంత్రిత్వ శాఖ పాఠశాలల క్రీడల సమాఖ్యకు వ్రాయాలని ఈ సమావేశము సిఫార్సుచేసింది.

ఆసియా టెన్నిస్ ఛాంపియన్ షిప్పు పోటీలకు భారతదేశములో నిర్వహించడానికి అఖిలభారత లాన్ టెన్నిసు సంఘము ఆర్థిక సహాయము కోసము చేసిన అభ్యర్థనను పరిశీలించి లోటు మొత్తాన్ని 15,000 రూపాయలకు మించకుండా సహాయము చేయవచ్చునని సిఫార్సుచేశారు.

1968లో యుక్రెయెడు కింగ్‌డమ్ యువకుల క్రికెటుజట్టును పంపడానికి 50,000 రూపాయల విలువగల విదేశ మారక ద్రవ్యాన్ని విడుదల చేయాలన్న క్రికెటు కంట్రోలు బోర్డు అభ్యర్థనను పరిశీలించి, అట్టి జట్టు విదేశానికి పంపడము కంటె దేశములోనే 2న్నర నెలలపాటు పర్యటన ఏర్పాటు చేయడము సముచితమని సూచిస్తూ ధనసహాయఅభ్యర్థననుతిరస్కరించింది.

శ్రీరామ్‌నారాయణ్ సన్స్ వస్త్ర విక్రయశాల

రామ్‌నివాస్ రుయాచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, డిసెం 15

రామ్‌నారాయణ్ సన్స్ ప్రయివేటు లిమిటెడ్ బొంబాయి వారు నికిందరాబాదు మహాత్మాగాంధీరోడ్డులోఈనెల 14వతేదీనతమ షోరూమ్ బ్రాంచ్ డాన్ మిల్లుల షోరూమ్‌ను తెరచారు. ఈ కార్యక్రమానికి హైద్రాబాదు నగర మేయర్ శ్రీరామమూర్తినాయుడు ప్రారంభోత్సవము చేయగా శ్రీరామ్‌నివాస్ ఆర్. రుయా ప్రారంభోత్సవము చేశారు. తొలుత కె కుప్పుస్వామి నాయుడు కె. కె. కార్పొరేషన్ మేనేజింగ్ ఏజెంట్స్ శ్రీ రుయాకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు స్వాగతము చెప్పారు. శ్రీ రుయా గొప్ప వితరణశాలి అని వీరు పెక్కు పరిశ్రమల సమర్థముగా నిర్వహిస్తున్నారని బొంబాయిలో వీరిపేర ఒక కళాశాల ఉన్నదని తిరుపతిలో వైద్యకళాశాలకు రు. 8 లక్షల విరాళాన్ని ఇచ్చారని తెలిపారు. బిర్జిఆటలో మన దేశములోని అందచేసిన ఆటగాళ్ళలో వీరు ప్రముఖులని చెప్పారు.

శ్రీరామ్‌నివాస్ రుయా తాము ఇట్టి ప్రదర్శనశాలల దేశములోని అన్ని ముఖ్యపట్టణాలలో తెరువదలుస్తున్నామని ఆ కార్యక్రమములోని భాగముగానే ఈ షోరూమ్ తెరువబడిందని ప్రజల అభిరుచులకు అనుగుణముగా క్రొత్తక్రొత్త డిజైన్‌లలో మీడియం వస్త్రాలు మొదలుకొని సూపర్ ఫైన్ వస్త్రాల గూడా తమ మిల్లుల్లో ఉత్పత్తిచేస్తున్నామని వివరించారు. తమ మిల్లుల ఉత్పత్తుల ప్రచారానికే ఈ దుకాణాలు ఉద్దేశింపబడినాయి కాని లాభార్జనకు కాదని ఇక్కడ మిల్లురేటుకే వస్త్రాలు అమ్మబడుతాయని తెలిపారు. ఈ నెలాఖరువరకు ఈ వస్త్రాల ధరలపై 5 శాతము తగ్గింపు ఇవ్వబడుతుందన్నారు.

మేయర్ శ్రీరామ్‌మూర్తి నాయుడు దేశపురోభివృద్ధికి ప్రయివేటు మరియు పబ్లిక్ రంగాలు రెండూ అవసరమని ఈ రెంటిని ప్రభుత్వము సమరీతిగా ప్రోత్సహిస్తున్నదని మన దేశానికి శ్రీ రుయాలాంటి పారిశ్రామిక వేత్తలు అవసరమన్నారు. మంచి బిర్జి ఆటగాడయిన శ్రీ రుయా ప్రయివేటు, పబ్లిక్ రంగాలలో ఏ మైనా వ్యత్యాసాలుంటే బిర్జి (సమన్వయం) చేయాలన్నారు.

(స్వ. వి.)

.....

ఆంధ్రప్రదేశ్ సహకార సమ్మేళనం

డిసెంబర్ 21న ముఖ్యమంత్రిచే ప్రారంభం

హైదరాబాదు, డిసెం 15

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ సహకార సమ్మేళనానికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య డిసెంబరు 21 న సహకార సంఘ హాలులో ప్రారంభోత్సవము జరుపుతారు. రాష్ట్ర సహకార మంత్రి శ్రీ కె. చంద్రమౌళి సమావేశాని కధ్యక్షత వహిస్తారు.

సమ్మేళన కన్వీనర్ శ్రీ మాధవరావు అన్వారి నేడొక పత్రికా ప్రకటన చేస్తూ సహకార సంస్థల సభ్యులందరు సమ్మేళనములో పాల్గొని దానిని విజయవంతమొనర్చాలని అభ్యర్థించారు.

రోడ్ రోమియోలకు కఠినశిక్షలు పడేసూచన

ప్రాసిక్యూటింగ్ అధికార్లకు ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు, డిసెం 15

రోడ్డు రోమియోలు చట్టరీత్యా నేరంచేసినట్లు కోర్టులో తేలిన తరువాత వారిని విచారించిన మేజిస్ట్రేట్లు వివిధ రకాలైన కఠిన శిక్షలు విధించునట్లు చూడవలసిందని ప్రాసిక్యూటింగ్ అధికారులకు ప్రభుత్వం సూచించింది.

బజార్లలోపోయే ఆడపిల్లలను, ఆడవాళ్ళను వెంబడించి బాధపెట్టినందుకు యీ రోమియోలకు యింతవరకు కొద్దిపాటి జరిమానాలు, ఒకటి రెండు రోజులు జైలు శిక్షలు విధించబడుతున్నాయి. రోడ్ రోమియోల సమస్యను గురించి నారీ సుధార్ సంస్థ కార్యదర్శిని శ్రీమతి ప్రేమలతా గుప్త శ్రద్ధతీసుకొని ప్రభుత్వ దృష్టిలో పెట్టిన కారణాన యిక ముందు యిలాంటి నేరాలు జరుగకుండా వుండుటకై యీ కఠినచర్య తీసుకోబడిందని భావించబడుచున్నది.

ఆస్పత్రులలో తిరిగే కుక్కల వధ

రాష్ట్ర వైద్యశాఖ ఉత్తర్వు

హైదరాబాద్, డిసెం 15

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల ఆవరణలో కుక్కలు కనపడితే వాటిని నిర్దాక్షిణ్యంగా హతమార్చవలసిందని ప్రభుత్వ వైద్యశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

ఇటీవల గుంటూరులో ఒక పసిగుడ్డు ప్రాణాలు తీసిందన్న ఉదంతం ప్రజలలో కలవరపాటు కలిగించిన కారణాన యీచర్య తీసుకోబడినదని భావించబడుచున్నది.

—

స్కూల్ బస్సుతో రైలు ఢీ

20 మంది పిల్లల మృతి, 10 మందికి గాయాలు

క్రిశ్చియన్‌పేట్, డిసెం 15

ఇచట రైల్వే క్రాసింగ్ దగ్గర స్కూల్ బస్సుతో రైలు ఢీకొనుట వల్ల 20 మంది స్కూలు పిల్లలుచనిపోయారు. గాయపడిన మరొక 10 మంది చికిత్సార్థం వైద్యశాలలో చేర్పబడ్డారు.

కాంగో వ్యవహారాలపై మాక్మిలన్‌కు నెహ్రూ లేఖ

అంశాలను వెల్లడించుటకు మాక్మిలన్ నిరాకరణ

లండన్, డిసెం 15

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కాంగో వ్యవహారాలపై తనకువ్రాసిన లేఖలోని అంశాలను వెల్లడించుటకు బ్రిటన్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ నిరాకరించారు.

కటాంగా యుద్ధ విరమణకు మధ్యవర్తి

కేన్నెడికి పోంబే విజ్ఞప్తి

బ్రాజవిల్, డిసెం 15

కటాంగాలోయుద్ధమును విరమింపజేయుటకు ఒక మధ్యవర్తిని సూచించాల్సిందిగా ప్రెసిడెంట్ కెన్నెడిని కటాంగా ప్రెసిడెంట్ మొయిస్ పోంబే కోరాడు.

కాంగో సమస్యను గూర్చి కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని అదౌలాతో సంప్రదించుటకు తానుసిద్ధంగాయున్నట్లుగూడ కెన్నెడి కంపిన సందేశంలో పోంబే తెలియజేశాడు.

కమీషనర్ కార్యాలయం
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ప్రకటన
నెం. 961/61-2/E 2 తేది: 11-12-1961

1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టపు 88 సెక్షన్‌లో పేర్కొనబడిన హక్కుల ననుసరించి, నేను, ఎమ్. లోకనాథం, కమీషనర్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్ నగరముయొక్క 60- హుస్సేనీఆలమ్ నియోజక వర్గమునకు సంబంధించిన వివిధ దళాలై ఎలక్షనులకు దిగువ తేదీల నిర్ణయము చేయుచున్నాను.

(ఎ) నామినేషన్లు తీసుకొనుటకు ఆఖరి తేది. 18-12-1961
(బి) నామినేషన్ల స్క్రూటినీకి తేది. 19-12-1961
(సి) (I) నామినేషన్ కాగితమును అంగీకరించుట, నిరాకరించుటకు 42వ సెక్షన్ ప్రకారము అప్పీలు చేయుటకు వీలులేకుండా అభ్యర్థిత్వ ఉపసంహరణకు ఆఖరి తేది. 29-12-1961
(II) నామినేషన్ కాగితమును అంగీకరించుట నిరాకరించుటకు 42వ సెక్షన్ ప్రకారము అప్పీలు చేసుకొనుటకు అభ్యర్థిత్వ ఉపసంహరణకు ఆఖరి తేది. 6-1-1962
(డి) అవసరమయ్యే యెడల పోలింగ్ నిర్వహించుటకు తేది. 19-1-1962

ఎమ్. లోకనాథం,
కమీషనర్.

కమీషనర్ కార్యాలయం
హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాదు
ఆర్డర్
నెం. 961/61-1/E 2 తేది. 11-12-1961

ప్రభుత్వ అనుమతితో 1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని 25, 26 సెక్షనుల ననుసరించి, నేను, ఎమ్. లోకనాథం, కమీషనర్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్ నగరముయొక్క 60- హుస్సేనీఆలమ్ నియోజక వర్గమునకు పై ఎలక్షన్ నిర్వహించుటకు దిగువ సుదాహరించిన, రిటర్నింగ్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల పదవుల ఇందుమూలమున యివ్వనైనది.

రిటర్నింగ్ ఆఫీసర్ పేరు మరియు పదవి	అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పేరు మరియు పదవి	రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయపు ప్రదేశము
శ్రీ ప్రేంచంద్, అఫ్టోయ్ సూపరింటెండెంట్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.	సి. రాంరెడ్డి, లైసెన్స్ ఆఫీసర్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.	హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. (హెడ్ ఆఫ్టోయ్ ఆఫీసు) దారుష్షఫా, హైదరాబాద్.

ఎమ్. లోకనాథం,
కమీషనర్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ప్రకటన

కార్పొరేషన్‌చే ప్రదేశపు లేఔట్‌ను ముందుగా మంజూరీ పొందకుండా బిల్డింగ్ కొలకు లేక బిల్డింగ్ ప్లాట్లలోని స్థలముల మార్పుట కొలకు అభివృద్ధి చెందని లేక కొంత అభివృద్ధిఅయిన ప్రదేశములోనైన స్థలము అమ్ముట, కిరాయ కిచ్చుట, ఉపయోగించుట లేక ఉపయోగించుటకు అనుమతి యిచ్చుట మున్నగునవి ఎవరూ చేయకూడదని 1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టపు నిబంధనల ప్రకారం ఇందుమూలమున ప్రజలకు తెలుపనైనది.

అభివృద్ధికానట్టి లేక కొంత అభివృద్ధిఅయిన ప్రదేశములలో స్థలముల కొనదలచుట అత్యవసరముగా తలచేవారు తమ అమ్మకమును పూర్తి చేసుకొనేముందు హైద్రాబాద్ కార్పొరేషన్‌చే స్థలముయొక్క లేఔట్‌ను మంజూరీ చేయించుకోవలసియుండును. పైవిధముగా కాకుండా కొనేయెడల నష్టమునకు వారే బాధ్యులగుదురు.

ఎ. లోకనాథం,
కమీషనర్,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

నేడే చూడండి!
సికింద్రాబాద్.. అలంకార్‌లో
హైదరాబాద్.. అశోక్‌లో!
రాజశ్రీ వారి
శేఖరా మెగా హిట్
తారాగణం.. నాగేశ్వరరావు.. కాంతారావు.. రేలంగి.. రాజసులోచన.. దేవిక.. గిరిజ
దర్శకుడు... రామకృష్ణ
సంగీతం... ఘంటసాల

సమితి 104వ సభ్యదేశంగా టాంగనీకా

న్యూయార్క్, డిసెం 15

104వ సభ్యదేశంగా టాంగానీకాను చేర్చుకొనుటకు ఐక్యరాజ్యసమితి నిన్న ఆమోదించినది.

గోవాపై చర్యకు సభలద్వారా ఒత్తిడి

ఆఫ్రేషియా సమైక్యత భారతీయ సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 15

ఆఫ్రేషియా సమైక్యత భారతీయ సంఘ హైదరాబాద్ శాఖ ఆంధ్రప్రదేశ్‌లోని అన్నియూనిట్లను సభలు, ప్రదర్శనలు జరిపి గోవాపై చర్య తీసుకొనుటకు అభ్యర్థించాలనికోరింది.

భారత భూభాగంలోని పోర్చుగీసు వలసలను అంతమొందించుటకు భారత ప్రభుత్వం తక్షణమే సైనికచర్యతీసుకోవాలని నేడు విడుదల చేయబడిన ఒక ప్రకటనలో అభ్యర్థించనైనది.

జనవరి 4 నుంచి 8 వరకు కుష్ఠువ్యాధి కార్యకర్తల సమ్మేళనం

హైద్రాబాద్, డిసెం 15

8వ అఖిలభారత కుష్ఠువ్యాధికార్యకర్తల సమ్మేళనం జనవరి 4 నుండి 8 వరకు హైద్రాబాదులో జరుగుతుంది. ఈసందర్భమున లెప్రాలజిస్టుల సంఘ సమ్మేళనం కూడ యేర్పాటు చేయబడుతుంది.

రైల్వేలకు సహాయపడుట మీ క్లెయిముల నివారణకు సహాయపడుటే!

సాధారణ వ్యాపారపు వస్తువులు మరియు వివిధ రకముల వస్తువులుగల అనేక ప్యాకెట్లు క్లెయిము చేయకుండా మరియు రైల్వేలకు సంబంధించకుండా తరుచుగా మా వద్ద పడివుండుట సంభవించుచున్నది. దీనికారణము అర్థరహితముగాను, తప్పుగాను అడ్రసుల గుర్తించుటే. కావున దిగువ సుదాహరించిన ప్రకారం అనుసరించి జాతికి మరియు వ్యాపారమునకు "నష్టములు" సంభవించకుండా వుండుటకు రైల్వేలకు సహాయపడవలెనని కోరనైనది.

వీలైన ప్రదేశము పంపించువారు లేక/ తీసుకొనే వారి పేరు మరియు పూర్తి అడ్రసు గుర్తించుచు ప్యాకేజీల లోపలి భాగమున ప్యాకింగ్ స్లిప్‌ను ఉంచవలెను.

పూర్తి పెద్దక్షరములలో చేరవలసిన స్టేషన్ పేరు సరిగాను అర్థమయ్యే విధముగాను ప్యాకేజీలపైన వ్రాయవలెను.

ప్యాకేజీలపైనగల పాత మార్కులు తుడిచి వేయవలెను.

ప్యాకేజీలు తడిసి చెడిపోకుండా వుండుటకు పీస్ గుడ్స్ బేల్స్‌లోపలి ప్యాకింగ్ గట్టివాటర్ ప్రూఫ్ లేక కనిసవుగేజ్ "800" అల్కాథేన్ ఫిలిమ్‌తో తగినంత గట్టిగా ప్యాక్ చేయుట.

క్లెయిముల నివారణకు మరియు వ్యాపారమునకు జాతికి నష్టము కలుగకుండా రైల్వేలకు సహాయపడండి.

సెంట్రల్ మరియు వెస్టర్న్ రెల్వేలు

బంగారం లాంటి భవనం

అమ్మకమునకు

నెం. బి-1-108

పబ్లిక్ గార్డెన్‌కు ఎదురుగా నాంపల్లి స్టేషన్‌కు దగ్గరగా డన్‌లప్ కంపెనికి- ఫైర్ స్టోన్ టైరు బిల్డింగ్‌కు మధ్యగా సిమెంటు రోడ్డు ప్రక్కను గార్డెన్ లాడ్జికి అనుకుని అన్ని సదుపాయములు కలిగిఉన్నది.

ప్రతిరోజూ ఉదయం గం. 9-30 నుండి 10-30 వరకూ సా॥ 4-30 నుండి 5-30 వరకు చూడవచ్చును.

కీర్తిశేషులైన నవాబ్ సాలార్ జంగ్ బహదూర్‌చే సేకరింపబడిన వస్తువుల

రేపు వేలం

4 రోజుల గొప్పవేలం

17-12-61 నుండి 20-12-61వరకు

దివాన్ దేవిడి, నిటిప్యాలెస్ నందు జరుపబడును.

నేడు తనిఖీ

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్. ఫోన్: 5111

ప్లవ సం॥ మార్గశిర శు॥ నవమి ఉ 10-55 ఉ భా ఉ 7-24 రేవతి తె 6-30 రా వ 6.57 మొ: 8-29 వరకు (శాలివాహన శకము: 25-9-1883) 16-12-1961 శనివారము

"ఇంద్రు లెందఱు వో రింద్రు లేల బ్రహ్మ లుండుదురెత ఱి తోడ దెగుచున్నవారు గాక దానవ సంఘంబు గాల పశతఁ బొందు చేటికి సెగ్గింపఁ బొమ్ము నీవు."

—భారతము (శాంతి)

గోల్కొండపత్రిక

ఫోన్. నెం. 35280

16 డిసెంబర్ 1961

శని వారము

పంజాబీసూబా - తారాసింగ్ రాజకీయాలు

—(o)—

అలవాటుపడ్డ ప్రాణం ఊరక కూర్చోలేదు అనే నానుడి అన్ని దుర్వ్యసనాలతోపాటు రాజకీయాలకుకూడా వర్తిస్తుంది. రాజకీయవాదుల కాంక్షలు ఒక పట్టున చావవు. కొంగొత్త రీతుల్లో చిగుళ్లు వేస్తుంటాయి. రాజకీయాలకు మతాన్ని జోడించి ఉద్రేకాల రెచ్చగొట్టే మహామహుల్లో అగ్రగణ్యుడైన మాస్టర్ తారాసింగ్ పంజాబీ సూబాకై ఆమరణ నిరశనదీక్షకు బూని మధ్యలో విడువడంతో అంట్లను, పాదరక్షలను శుభ్రం చేయవలసి వచ్చినా తిరిగి అవసరమైతే మళ్ళీ సూబాసాధనకై ఆమరణ దీక్షను పూనవలసివస్తే పూనుతానంటున్నాడు. ఇప్పటి వరకు కన్ను పోయేంతగా కాటుక అంటనట్లున్నది ఆతనికి.

ప్రస్తుతం దేశం వివిధ సమస్యలతో సతమతమవుతున్నందున వచ్చే ఎన్నికలలో అకాలీ దళం పంజాబీసూబా సమస్యపై నే పోటీ చేయబోతున్నా సూబా సాధనకై ఎన్నికల తర్వాతనే గట్టిపట్టుపడతామని తారాసింగ్ ఈమధ్య స్పష్టంచేశాడు. ఆతనికి ఇప్పుడు కాన్పిస్తున్న ప్రబలశత్రువులు కాంగ్రెస్, జనసంఘం మిగతాపక్షాలయినస్వతంత్రపార్టీ పి. ఎస్. పి. కమ్యూనిస్టుపార్టీలు అకాలీదళం మిత్రవర్గంలో చేరినవి. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైదేశిక విధానం విఫలమవడానికి నేటి గోవా, కాశ్మీర్, చైనా దురాక్రమణ సమస్యలే నిదర్శనమని తమకు పంజాబీసూబాను బహూకరించకపోవడం ప్రభుత్వం చేస్తున్న పెద్ద దోషమని ఈతని వాదన.

ఇంతకూ సిక్కులకు భారత ప్రభుత్వం చేస్తున్న అన్యాయమేమిటి? అన్నప్రశ్నకు వీరు ఉద్యోగ విషయంలోగాని మరే విషయంలోగాని కనబడుస్తున్న వివక్షత ఏమీలేదని ఒక్క సూబా నిర్మాణానికి అంగీకరించక పోవడమే తమకు జరుగుతున్న అన్యాయమని అంగీకరింపక తప్పలేదు. యథార్థమాలోచిస్తే అకాలీదళం ఒక్కటే సిక్కులకు సంపూర్ణ ప్రాతినిధ్యాన్ని వహించడంలేదు. అకాలీ రాజకీయాలు మొదటినుండే తప్పుల తడకగా ఉంటున్నందువల్ల దాని పట్ల ముఖ్యంగా తారా సింగ్ నాయకత్వంపట్ల సిక్కులకుగల విశ్వాసం నానాటికి తగ్గిపోతున్నది. దానికి తార్కాణం ఈ మధ్య అకాలీ వర్గంలో తారాసింగ్‌కు వ్యతిరేకంగా లేచిన తిరుగుబాటే.

కేంద్ర ప్రభుత్వం అకాలీల ఆరోపణల విచారణకై నియమించిన దాస్ కమిషన్‌పట్ల తారాసింగ్, ఆతని అనుయాయులు అనుసరిస్తున్న విధానం గూడా మిగతా సిక్కువర్గాల బలాన్ని, సాను భూతిని పొందగలుగడం లేదు. ప్రభుత్వం నియమించిన ఈకమిషన్ నిష్పాక్షికత ఎవరూ శంకించడానికి వీలు లేనట్టిది. మతం ప్రాతిపదికమీద మన దేశంలో ఏరాష్ట్రంగూడా ఏర్పరచబడలేదు. మిగతా భాషా రాష్ట్రాలతోపాటు పంజాబీ సూబా డిమాండును గూడ భాషారాష్ట్రంగాతీసుకోవడానికి వీలు లేదనేది సుస్పష్టమైన విషయం. ఇప్పుడు మనదేశంలో గల ఏఒక్క భాషారాష్ట్రంకూడా ఏకభాష మాట్లాడే ప్రజలతో కూడుకొనిలేదు. మిగతభాషలు మాట్లాడే ప్రజలు అన్నిరాష్ట్రాలలోను ఉన్నారు. భాషా అల్పసంఖ్యాకుల హక్కుల రక్షణకు వారికి అవసరసౌకర్యాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు తగు చర్యలు తీసుకుంటూనే ఉన్నాయి.

అకాలీల ఆరోపణల విచారణకు భారత ప్రభుత్వం నియమించిన కమిషన్‌లోగల ముగ్గురు సభ్యులు మూడు విభిన్నరాష్ట్రాలకు చెందినవారు. వీరిలోఎవరూ గూడా హిందీ లేక పంజాబీ అభిమానంకలవారుకారు. నిష్పాక్షికంగా న్యాయాన్యాయ విచారణకుసమర్థులు.అకాలీదళం వీరికి తమ వాదనను వినిపించుకోదలవకపోవడం దాని బలహీనతనే చాటుతున్నది కాని వేరు కాదు.దేశరక్షణలోఅగ్రగామిగా ఉంటున్న ముందుగూడా ఉండవలసిన సిక్కులు అకాలీదళ సంకుచిత రాజకీయాలమోజులో పడక జాతీయ ఐక్యతకు దేశ ప్రయోజనాలరక్షణకు ప్రథమ శ్రేణిలో ఉండవలసిన అవసరం కలదు.

దాస్‌కమిషన్‌కు ఈ మధ్య జాతీయ సిక్కుల తరపున సమర్పించబడిన విజ్ఞాపన పత్రంలో తెలుపబడిన అంశాలు సిక్కువర్గీయులంతాగమనించవలసినవైనా సిక్కులపట్ల ప్రభుత్వం పక్షపాతవైఖరితో వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలు నిరాధారమైనవే కాక కేవలం కల్పితములు. సిక్కుల విషయమై కేంద్ర ప్రభుత్వంగాని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంగాని, న్యాయబద్ధంగా నిష్పాక్షికంగానే వ్యవహరిస్తున్నవి. ప్రభుత్వం ఒకమారు పరిపాలన సైనికశాఖలలో వీరికి ఇస్తున్న ప్రాతినిధ్య వివరాల ప్రకటిస్తే యథార్థస్థితి బయటపడుతుంది.

అకాలీలు కోరుతున్నటుల పంజాబీసూబా నిర్మాణంగాని పంజాబీభాషను సిక్కులకే పరిమితం చేయడంగాని భాషాదురభిమానాన్నే చాటుతుంది. పంజాబ్‌లోగల హిందువులలోను పంజాబీభాష మాట్లాడే హిందువులు అధిక సంఖ్యలో ఉన్నారు. కావున ప్రస్తుతపరిస్థితుల్లో అకాలీదళ రాజకీయాలను మాస్టర్ తారాసింగ్ నాయకత్వమును సిక్కులు వదలివేయడం వారికే కాక పూర్తిదేశానికి శ్రేయస్కరం. రాజకీయాలకుమతాన్ని జోడించడంవల్ల చెడు ఫలితాలే కల్గుతాయి అని అందరూ గమనించవలసిన సమయమిది.

అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన సిఫార్సులు

అమలును గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రులకు కేంద్ర హోంమంత్రి లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

వివిధరాష్ట్రాలలోనూ అల్పసంఖ్యాకుల విషయంలో భాషావిషయకంగా నేమి ఇతరసమస్యల విషయంలోనేమి చేసినసిఫార్సులు, నిర్ణయాలు, అమలు జరపడానికి నిర్దిష్టమైన చర్య తీసుకోవాలని కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రముఖ్యమంత్రులకు పంపినలేఖలో తెలియజేశారు.

జాతీయ సమైక్యత ప్రాంతీయ మండళ్ళసంఘం నిర్ణయాలను యీ సంస్థసిఫార్సులుగా మాత్రమే తీసుకోరాదనీ, ఆనిర్ణయాలదృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రులు సముచితమైన చర్య తీసుకోవాలనీ,ఆనిర్ణయలేఖలో స్పష్టం చేశారు. ఈసంవత్సరం నవంబరు 16న న్యూఢిల్లీలో జరిగిన ప్రాంతీయ మండళ్ల ఉపాధ్యక్షుల తొలి సమావేశపు కార్యకలాపాలను వివరించే మరొక లేఖకూడా ఆలేఖకు జతపరచబడింది.

ఆంగ్లభాషా బోధన

తొలిదశలో ఆంగ్లం, హిందీభాషా బోధన, ప్రజలలో ఉత్తర ప్రత్యుత్తరాలకూ, ప్రచార కళాపాలకూ అల్పసంఖ్యాక వర్గాలభాషలు వాడుక చేయడం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంచేసిన నిర్ణయాలు కూడా ఆలేఖలో పేర్కొన్నారు,

జనాభాలో అల్పసంఖ్యాక వర్గాలవారు నూటికి 15 వంతులు అంతకు మించివున్న జిల్లాలు. ప్రాంతాల జాబితాలు లోగడతయారు కాకపోతే తయారు చేయాలనికూడా అందులో కోరబడింది. అనువాద శాఖలు అనేక రాష్ట్ర రాజధానులలో వున్నాయని అయితే వాటినిపటిష్ఠం చేయవలసిన అవసరంవున్నదనీ. రాష్ట్రప్రభుత్వాలు ఏమేమిచర్యలు తీసుకున్నదీ తెలియచేయాలని కూడా కోరారు. ప్రస్తుతం అన్నిరాష్ట్రాలూ జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు యూనియన్ అధికార భాష (హిందీ, ఆంగ్లం) లోగాని లేక రాష్ట్ర అధికారభాషతోపాటు గాని జరుపుతున్నాయన్న విషయం గమనించబడిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వశాఖలతో రిక్రూటుమెంటు

ఉద్యోగాలలో చేర్చుకునేందుకు ప్రాంతీయభాషలలో నిర్బంధ పరీక్షలు జరిగేరాష్ట్రాల ప్రభుత్వాలతో రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో రిక్రూట్‌మెంటు విషయాన్ని గురించి భాషా అల్పసంఖ్యాకవర్గాల కమిషనరు సంప్రదిస్తున్నారు. ఆయా రాష్ట్రాల వద్ద నుంచి ఖరారు జవాబులు అందేవరకు యీ పరిస్థితిని సమీక్ష చేసే కార్యక్రమాన్ని వాయిదా వేశారు.

పరిగణన పొందిన అన్ని విశ్వవిద్యాలయాలూ యిచ్చే డిగ్రీలనూ, డిప్లొమాలనూ గుర్తించడానికి వీలుగా ప్రస్తుత నియమావళిని సవరించేందుకు తగినంతగా చర్య తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైంది. విశ్వవిద్యాలయాల బోధన భాషను గురించి అతి త్వరలోనే పరిశీలనజరుపుతారు.

అల్పసంఖ్యాకవర్గాలపాఠశాలలు

అల్పసంఖ్యాక వర్గాల భాషలో బోధన గరపే పాఠశాలలనూ, కళాశాలలనూ వివిధ రాష్ట్రాలలోనిబోర్డులకూ, విశ్వవిద్యాలయాలకూ అనుబంధం చేసే విషయాన్ని పరిశీలించవలసిందని రాష్ట్రప్రభుత్వాధికారులను కోరారు. అట్టి సంస్థలను అనుబంధించే విషయములో ఎట్టి యిబ్బందులూ లేకుండా వుండేటట్లు చూడడమే దీని ఉద్దేశం.

వాచక పుస్తకాలను తయారు చేయించేపనిని కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు అప్పగించారు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, యీ విషయమై సమగ్రమయిన నివేదికలు తెప్పించి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ యీ పనిని నిర్వహిస్తుంది. ఈ లోగా యీ మంత్రిత్వశాఖ ఇప్పటి వాచక పుస్తకాలను గురించి పరిశీలన జరిపి వివిధ రాష్ట్రాలలో ప్రాథమిక, సెకండరీ పాఠశాలలలో వాడుకచేసేందుకు పనికి వచ్చే సమూనా వాచకపుస్తకాలతయారికి ఒక కార్యక్రమం రూపొందించింది. ఇందుకు ఉన్నతాధికారులు గల ఒక పలహామండలిని నియమించాలని కూడా తలపెట్టారు.

మాతృభాషలో విద్యాబోధ

అల్పసంఖ్యాక భాషావర్గాలవారి పిల్లలకు ప్రాథమిక, సెకండరీ విద్యాదశలలో మాతృభాషలో విద్యాబోధ జరిగే సౌకర్యం విస్తరింప చేయాలనే దక్షిణ రాష్ట్రాల మండలి తీసుకున్న నిర్ణయాలను త్వరలో అమలుజరిపేవిషయమై శ్రద్ధవహించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కేరళ, మదరాసు, మైసూరు రాష్ట్రాలను తప్ప మిగతా రాష్ట్రాలన్నింటినీ కోరడం జరిగింది.

అల్పసంఖ్యాక భాషావర్గాలకు చెందినపాఠశాలలు ఎన్నిఉన్నదీఅటువంటి ఒక్కొక్క భాషావర్గములో ఎంతమంది పిల్లలు ఉన్నదీ, అటువంటి ఒక్కొక్క వర్గానికి ఎంతమంది ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నదీ, ప్రతి రాష్ట్రములోనూ గత 4,5 సంవత్సరాలలో ప్రాథమిక, సెకండరీ విద్యా దశలలో విడివిడిగా ఎంతెంతమంది ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నదీ సమాచారం సేకరించవలసిందిగా రాష్ట్రాలనుకోరారు. ఇందు మూలముగా మాండలిక సమితి నియమించినసంఘం పరిస్థితిని సమీక్షించి మదింపు చేయడానికి వీలుకలుగుతుంది.

అమలు యంత్రాంగం

ఇక అమలుకు సంబంధించి, ప్రతి మండలసమితి ఆ మండలానికి చెందిన ముఖ్యమంత్రులతోకూడిన ఒకస్థాయీ సంఘాన్ని నియమించవలసి ఉన్నది. ఈ స్థాయీసంఘం అల్పసంఖ్యాక భాషావర్గాలతోసరం, జాతీయ సమైక్యతకోసం కల్పించినరక్షణలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను అమలు పరిచేవిషయంలో సాధించినఅభివృద్ధిని అప్పుడప్పుడుసమీక్షించవలసిఉంటుంది

రాష్ట్రస్థాయిలో జాతీయ సమైక్యతకు (అల్పసంఖ్యాక భాషా వర్గాల వారి రక్షణలతోసహా) సంబంధించిన కృషిసమన్వయ బాధ్యతల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వహిస్తారు. ఈ పనిలో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తోడ్పడగలరు. ఆ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణ క్రింద పనిచేసే ఒకస్పెషల్ ఆఫీసరును నియమించవచ్చును.

ఇక జిల్లా స్థాయిలో అల్పసంఖ్యాక భాషావర్గాలవారి రక్షణలు, జాతీయ సమైక్యతకు సంబంధించిన కృషి సమన్వయ బాధ్యత జిల్లా అధికారి వహించాలి. జాతీయసమైక్యతకు సంబంధించిన నిర్ణయాలనుస్థానికసంస్థలు అమలు పరచేలాచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు స్థానికసంస్థలకు వర్తించే శాసనాలకు ఏమైనాసవరణలు చేయవలసి ఉంటుందేమో పరిశీలించవచ్చును.

షాదునగర్‌లో పంచాయతీరాజ్ కమిషనర్ ప్రసంగం

హైద్రాబాద్, డిసెం 15

పంచాయత్‌రాజ్ కమిషనర్ శ్రీ కె. ఎన్. అనంతరామన్ యీనెల 18న షాద్‌నగర్ పంచాయతీ సమితి బ్లాక్‌ను సందర్శించి అక్కడి సమాచార కేంద్రంలో సమితిసభ్యుల నుద్దేశించి ప్రసంగించారు.

శ్రీ అనంతరామన్ తమ ప్రసంగంలోపంచాయతీరాజ్ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాలు అమలు జరుపుటలో అధికారులు అనధికారులు నిర్వహించిన పాత్ర సంతృప్తికరంగా వున్న భావాన్ని వ్యక్తంచేశారు.

ఆయన స్థానిక ప్రాంతీయ చేతివృత్తుల శిక్షణకేంద్రాన్ని ఇరిసిల్కు ఫారంను సందర్శించి అక్కడ జరుగుతున్న కృషిని ప్రశంసించారు.

తారాసింగ్ ఆమరణ దీక్ష విరమించలేదట

విరమించింది నిరాహార దీక్షేనని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

"నేను జీవిస్తే పంజాబీసూబాకై జీవిస్తాను. మరణిస్తే దానిని సాధించుయత్నంలో మరణిస్తాను" అని మాస్టర్ తారాసింగ్ నిన్నయిచటవున రుచ్చాటించారు.

స్థానిక సిక్కు గురుద్వారాలో ఒక మతసంబంధమైన సమావేశంలోఉపన్యసిస్తూ "నేను నిరాహార దీక్షను విరమించాను. కాని సూబాసాధనకై పూనిన మరణ వ్రతాన్ని కాదు." అని ఆయన అన్నారు.

సిక్కులు యెన్నో పర్యాయాలు త్యాగాలు చేశారు. సూబా సాధనకు గూడ త్యాగాలు చేయుటలో వెనకబడరని ఆయన ఆశించారు.

దాస్ కమిషన్‌ను బహిష్కరించుటను ప్రస్తావించి ప్రభుత్వం తమ ఇష్టానుసారం సభ్యులను నియమించినందున సిక్కులకు ఆమోదనీయం కాలేదన్నారు.

సిక్కులు సదా తమ మతాన్ని, దేశాన్ని రక్షించుకున్నారు. దేశమున కేవిపత్తు సంభవించినా సిక్కులు కదనరంగంలో ముందుంటారనిఆయన ప్రకటించారు.

.....

గూర్ఖాలపై కాంగోవారి నిందలు

అసత్యమని సమాచార డైరెక్టర్ ప్రకటన

న్యూయార్క్, డిసెంబర్ 15

సమితి గూర్ఖా సైనికులను నిందించుట జరుగుచున్నదని ఎలిజబత్‌విల్ నుండి ప్రచురింపబడిన వార్తలు సత్యదూరమైనవని కాంగో (లియోపోల్డువిల్, సమాచార, టూరిస్టుబ్యూరో డైరెక్టర్ నిన్నయిచటఒకప్రకటనచేస్తూ ఖండించారు.

"కాంగో ప్రజలు గూర్ఖా సైనికులతో యెంతో మైత్రికలిగియున్నారు కాంగో ప్రజలకై మిక్కిలి నష్ట, కష్టాలకు గూర్ఖాలు గురయ్యారని వారికి తెలుసు. అట్టివారిని నిందించుటకు కారణమేముంటుంది. వారికికృతజ్ఞత తెలుపాల్సివుంది." అని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

నేపాల్ మంత్రి వర్గం విస్తరణ

ఒక మంత్రి, ఇద్దరు సహాయ మంత్రుల నియామకం

కాట్మండు, డిసెం 15

నేపాలురాజు మహేంద్ర మరొక మంత్రిని, ఇరువురు సహాయ మంత్రులను నియమించి మంత్రివర్గాన్ని విస్తరించారు. నేపాల్ సుప్రీం కోర్టుకు నూతన ప్రధాన న్యాయాధిపతిని గూడా ఆయన నియమించారు.

మంత్రిగా శ్రీ లలిత్‌చాంద్, సహాయ మంత్రులుగా కీర్తినిధిబిష్టు, నిదానంద్ ఝా, ప్రధానన్యాయాధిపతిగా శ్రీహరి ప్రసాద్ ప్రధాన్ నియమించబడ్డారు. శ్రీ లలిత్‌చాంద్ కోయిరాలా మంత్రి వర్గములో ఉప మంత్రిగా పనిచేశారు.

భారత నౌకాదళ అభివృద్ధి కృషి

నౌకాదళప్రధాని అడ్మిరల్ కటారిసందేశం

న్యూఢిల్లీ, డిసెం 15

భారత నౌకాదళం అభివృద్ధికృషి ప్రస్తుతం దేశవిదేశాలలో మనకోసం నిర్మించిన మూడుఫిగేటు నౌకలు దళంలో చేరడముతో పూర్తయినదనీ, విమాన వాహకనౌక విక్రాంత్ కూడా మనదళంలోచేరిందని భారత నౌకాదళప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంద్వారా నౌకాదళ దినోత్సవ సందర్భంలో పంపిన సందేశంలో పేర్కొన్నారు. మనదేశ అవసరాలను తీర్చడానికి విదేశాలమీద ఆధారపడకుండా నౌకలను స్వదేశంలోనే హెచ్చుగా నిర్మించడానికి కృషి జరగాలనికూడా ఆయనఅన్నారు. మనదేశం యొక్క అవసరాలను నౌకాయాన అనుభవాన్ని పేర్కొనితమపిల్లలు హెచ్చుగా నౌకాదళంలోచేరేందుకు ప్రోత్సహించవలసినదిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తిచేశారు.

భారతదేశానికి స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత యిది 18వ నౌకాదళ దినోత్సవమని, మన నౌకలు, నౌకాసంస్థలు నిర్వహిస్తున్నకృషిని ప్రజలకు తెలియచెప్పడానికిఉత్సవాలుజరుపుతున్నారనీ, భారతదేశంలోనే యుద్ధనౌకలనూ, వాటికవసరమైన పరికరాలనూ తయారుచేయడం అవసరమనీ ఆయనఅన్నారు, ఆయన తమ సందేశములో ఇంకా ఇలాఅన్నారు.

మనవాణిజ్య నౌకలమొత్తం టన్నేజి ఎనిమిదిన్నరలక్షలు, ప్రపంచదేశాలన్నింటి వాణిజ్య నౌకలమొత్తం టన్నేజి 18 కోట్లు, మనదేశంలో మొత్తం 56,000 టన్నేజి గల 12 నౌకలునిర్మించారు, విదేశ నౌకానిర్మాణసంస్థలుమనకు 7 నౌకలునిర్మించాయి.

మనదేశములోని పాఠశాలలు, కళాశాలల్లోని యువకులు నౌకాదళం పట్ల విశేషాసక్తిని ప్రదర్శిస్తున్నందుకు సంతోషంగావుంది, మరికొన్ని నౌకాదళవిద్యార్థి దళాలను నెలకొల్పాలన్న అభ్యర్థనలు ఎక్కువ కావడం ఇందుకు నిదర్శనం. ఇప్పటికి 95 సీనియర్ డివిజన్లు, 260 జూనియర డివిజన్లు ఏర్పాటుచేశారు, వాటిలో 820 మంది ఆఫీసర్లు, 15,000 మంది విద్యార్థులున్నారు. మనదేశంలోని యువకులలో నౌకాదళం పట్లఆసక్తి పెంపొంది అందులోచేరడానికిఎక్కువమంది ముందుకువచ్చేట్లు చేయడానికి వారితల్లిదండ్రులు సహాయ పడాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను,

హైదరాబాదు వాలీబాల్ అసోసియేషన్

హైద్రాబాదు, డిసెంబరు 15

నేటి నుండి కలకత్తాలో జపాన్ టీముతో ప్రారంభమైన వాలీబాల్ టెస్టుమ్యాచ్‌లోపాల్గొనడానికిహైద్రాబాద్ సెంట్రల్ వాలీబాల్ అసోసియేషన్ చేటి. గోపాల్ ఎంపికయినాడు

కేంద్రంలో కుటుంబ నియంత్రణ శాఖ

రాష్ట్రాలలో డైరెక్టరేట్లు నేర్పాటుచేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రి సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

కుటుంబ నియంత్రణపథకాన్ని త్వరితగతిని వ్యాపింపజేయుటకు తగు ఆర్థిక ఒనరులతో ఒక అధికార సంస్థ నేర్పాటుచేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ సిఫార్సు చేశారు.

కేంద్రంలో కుటుంబ నియంత్రణ శాఖ నొకదానిని నేర్పాటుచేసి ప్రతి రాష్ట్రంలో డైరెక్టరేట్‌నునెలకొల్పాలని ఆయన చెప్పారు.

కేంద్ర కుటుంబనియంత్రణ బోర్డు రెండు రోజుల సమావేశం మొన్న యిచట ముగిసింది. సమావేశానికి శ్రీకర్మార్కర్ అధ్యక్షతవహించారు.

కుటుంబనియంత్రణపై ఒకజాతీయ సమ్మేళనాన్ని 1962 లో జరుపాలని బోర్డు నిర్ణయించింది.

భార్యాభర్తలు ప్రాతములకంగా స్టెరిలైజేషన్‌కు అంగీకరించినచో గాని స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయగూడదని, ఆపరేషన్లుఅనుభవజ్ఞుడైనడాక్టరు చేత జరగాలని బోర్డు అభిప్రాయపడింది.

స్థానిక సంస్థలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు కుటుంబనియంత్రణ పథకాలకై పూర్తి సహాయం అభిస్తున్నందుకు బోర్డు సంతృప్తిని ప్రకటిస్తూ అధిక సంస్థలు యీపథకంక్రింద సహాయము పొందాలని ఆశించింది.

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రమిచ్చు 50 శాతం సహాయాన్ని 100 శాతానికి పెంచాలని, కుటుంబ నియంత్రణలో పరిశోధనలకు అధిక ప్రాధాన్యము నివ్వాలని బోర్డు కోరింది.

జంట నగరాల పౌరులకు వాటర్ వర్క్స్ సూచనలు

హైద్రాబాద్, డిసెం 15

జంటనగరాలలోని నీళ్ళ కొళాయిల్లోకి నీరు యీ నెల 15 నుంచి మధ్యాహ్నం 3-30 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు వదలబడుతుంది. ఇంతవరకు 8-30 గంటల నుంచి సా॥ 6-30 గంటలవరకు నీరు వదలబడేది. ఈవేళల మార్పు మరల తెలుపువరకు అమలులో వుంటుంది. నీరు లభించని సమయంలో వాడకానికి అవసరమయ్యే నీటిని నిల్వచేసుకోవలసిందని పౌరులకు వాటర్ వర్క్స్ తెలియజేసింది. మొజ్జంజాహీ, మార్కెట్టు, రిసాలా అబ్దుల్లా, నిజాం షాహిరోడ్డు, శంకర్‌బాగ్, తోప్‌ఖానా (కదీం) సిద్దంబర్ బజారు, ఉస్మాన్‌గంజ్, ఫీల్‌ఖానా, కోల్సావాడి, భగవాన్‌గంజ్, బేగంబజారు, పఠాన్‌వాడి, ఉస్మానియా ఆస్పత్రి వీధి, దాదేసాహెబ్, తుల్జాగూడా ప్రాంతాలు.

.....

డా॥ నాజెంకుద్సీ

సిరియా ప్రెసిడెంటుగా ఎన్నిక

డమాస్కస్, డిసెంబర్ 15

సిరియా ప్రెసిడెంటుగా డాక్టర్ నాజెంకుద్సీ యెన్నికైనారు. ఎన్నికానంతరం ఆయన ఒక ప్రకటనచేస్తూ సిరియా తటస్థ విధానాన్ని అనుసరిస్తూ అరబ్ సమైక్యతకు కృషిచేస్తుందని తెలిపారు.

400 మంది పోర్చుగీసు స్త్రీలు, పిల్లలు

ఇంతవరకు కరాచీచేరినట్లువార్త

కరాచీ, డిసెంబర్ 15

ఇంతవరకు గోవానుండి 400మంది పోర్చుగీసు స్త్రీలు, పిల్లలు కరాచీ చేరుకున్నారు. వివిధ కరాచీ హోటళ్ళలో వీరికి పోర్చుగీసు దౌత్యాలయం వసతి కల్పించింది. కరాచీ ప్రభుత్వం సాధారణ సౌకర్యాలను కూడ ఒనగూర్చింది. పోర్చుగీసు స్త్రీలు, పిల్లలు, పోర్చుగీసు జాతీయులు, పోర్చుగీసు గోవాజాతీయులు అను విభేదంలేకుండా వారి యిష్టపూర్తిగానే తరలింపబడుచున్నారని ఒక ప్రకటన చేయబడింది.

వర్గల్ బ్లాక్‌లో సాధించిన ప్రగతి

వార్షిక నివేదిక సమితిసభ్యులకు సమర్పణ

మెదక్, డిసెంబర్ 15

గతవారంలో జరిగిన వర్గల్ పంచాయతీ సమితి సమావేశంలో సమితి అధ్యక్షులు శ్రీ ఆర్.సత్యనారాయణ వర్గల్‌లో ప్రగతి పథకాలు అమలుపరచుట ద్వారా సాధించిన అభివృద్ధిని పేర్కొంటూ వార్షిక నివేదికను అందచేశారు.

గత సంవత్సరంలో 28 వ్యవసాయ సహకార సంస్థలు యేర్పాటు చేయబడ్డాయని వాటిలో పారిశ్రామిక సహకార సంఘాలు కూడాచేరివున్నాయని వీటి సభ్యత్వ సంఖ్య 2 వేలుండుందని నివేదికలో పేర్కొనబడినది. రు. 3 లక్షల 8 వేలు సహకార సంస్థలలోని సభ్యులకు ఋణ రూపంలో ఇవ్వబడినదని అది విద్య, సాంఘిక విద్యారంగాలలో కృషి చేయుటకేనని నివేదికలో తెలుపబడినది.ఈసంవత్సరంలో 82 కొత్త ప్రాథమిక పాఠశాలలు తెరువ బడ్డాయని వాటిలో నిర్బంధ విద్యను [illegible] పాఠశాలలుగూడ వున్నాయని [illegible] 800 మంది విద్యార్థ

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం.4412
హైదరాబాదు, డిసెంబర్ 15
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	48-50 50-50
గజులు	52-00 54-00
ం 19 నెంబర్లు	49 0 52-00
దొడ్డు బి[illegible]	46-0 49-00
గర్కులు	47-00 60-00
వానకరాంలు	50-00 54-50
బంగారు తీగెలు	67-00 69-00
గొట్టెబియ్యం	40-00 44-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69-00
కొత్తసాంబర్లు	55-00 62-00
పాతసాంబర్లు	67-00 88-00
కుసుమ బియ్యం	60-00 62-50
పచ్చజొన్నలు	28-00 32-00
చట్టి జొన్నలు	38-00 38-00
తెల్లజొన్నలు	37 00 41-00
పసుపు	122-00 180-00
కందులు పెద్దవి	40-00 44-00
కందులు చిన్నవి	35-00 38-00
మినుములు	61-00 66-75
సెనగలు	45-00 49-50
పెసలు	38-00 44-00
ఉలవలు	30-00 35-00
బెల్లం	28-00 36-00
మిరపకాయలు	65-00 150-00
చింతపండు	80-00 118-00
ఉల్లిగడ్డ	15-00 20-00
యెల్లిగడ్డ	92-00 108-00
తెల్లనువ్వులు	112-00 125-00
ఆముదాలు	63-00 65 50
ధనియాలు	49-00 62-00
కుసుమలు	47-00 52-00
యిలాతిపల్కు పెద్దది	90-00 95-00
యిలాతిపల్కు సం॥18	75-00 80-00
బన్సి గోధుమలు	57-00 61-00
కర్జత గోధుమలు	48-00 55-00
పత్తిగింజలు	34-00 37-00
కందిపప్పు పెద్దది	64-00 65-00
కందిపప్పు చిన్నది,	51-00 54-00
సెనగపప్పు	54-00 68-00
మినుపపప్పు	88-00 85-00
పెసరపప్పు	59-00 61-00
పల్కునూనె 10 కిలో	18-00 18-12
కల్లుపిండి	23-25 23-87
అనుములు	38-0-0 41-00

నేటి రాత్రి
వీనస్ పిక్చర్స్
పెళ్ళికానుక
(తెలుగు)

తా॥ వాణిశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గుమ్మడి జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.
దర్శకత్వం: శ్రీధర్
రాజేశ్వర్
నికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—నవయుగ విడుదల.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిసెం 15

ప్రారంభ ధర:	34.41
ముగింపు ధర:	34.30



శ్రీనివాసాయుర్వేదౌషధాలయ ప్రారంభోత్సవం

హిమాయత్ నగర్‌లో (ప్రజాభవన్ ఎదురుగా) పైబొషధాలయమునకు శ్రీ పండిత వేదాలతిరుమలవేంకట రామానుజస్వామి శతావధానిగారిచే నిన్న ప్రారంభోత్సవముగావించబడినది. దీనికి శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి, అనుముల రామనాథ శాస్త్రి, డా॥ బి. రామరాజు, బి. లక్ష్మణాచార్యులు మొదలగువారు విచ్చేసినారు. దీనియొక్క వైద్యులు శ్రీ కాండూరు రాఘవాచార్యులు వైద్యవిద్వాన్‌గారు. ఈ సమయంలో కడుబీదలకు ఉచితవైద్యముజరుపుటకు శ్రీ రాఘవాచార్యులు తమ నిశ్చయమును తెల్పినారు. చిన్న విందుతో ఉత్సవము ముగిసింది.

కార్ నామా ములాజిమత్

శ్రీ కె. హేమరాజు నాయుడు కార్ నామా ములాజిమత్ (సర్వీస్ బుక్) ఫిల్బానా నుండి ఉస్మాన్‌పూరా దోవలో నిన్న పడిపోయినదట. అట్టి కార్ నామా యెవరికైనా దొరికినచో కామర్సు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు (చిరాగ్ అలీ లేన్) హెచ్. సెక్షన్ సూపరింటెండెంటుకు అందజేసిన తగుబహుమతి నిస్తానని తెలుపుచున్నారు.

భూమిలేని హరిజన, వెనుకబడ్డ కులాల సంఘ కార్యవర్గం

నిజాంబాదు ప్రాంతానికి చెందిన భూమిలేని పేదలుగావున్న హరిజన వెనుకబడ్డతరగతులకుచెందిన కులాల వారి సంఘానికి యీనెల 10 న జరిగిన యెన్నికలలో సంఘ అధ్యక్ష పదవికి శ్రీ బి. జె. రిచర్డు రాఘవయ్య ఎన్నికైనారు. ప్రధాన సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు జి. ఎం. పి. స్వామి, ఎం. రామకృష్ణ, బి. పి. రామచంద్రమూర్తి, కె. వి. పాండురంగం యెన్నికైనారు. కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు ఎస్. ఎడ్వర్డ్సు, ఎస్. నారాయణరావు, ఎం. నరసింహ, శ్రీ ఎ. రాములు, ఎం. ముకుందముదారి ఎన్నికైనారు.

మేయర్ ప్రభృతులు నగర పర్యటన

హైదరాబాదు, డిసెం 15

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ శ్రీయుతులు రామమూర్తి నాయుడు, వెంకటేశం ప్రభృతులు మున్సిపల్ కమిషనర్ శ్రీ లోకనాథం వార్డుకార్పొరేటర్లు, శ్రీ కె. ఎస్. నారాయణ ఎం. ఎల్. ఏ తో కలసి చిలకలగూడా, సీతాఫలమండి ప్రాంతాలకు చెందిన మున్సిపల్ నియోజకవర్గాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానికులు రోడ్లు, విద్యుద్దీపాలు, క్రీడాస్థలాలు యేర్పాటు చేయవలసిందని మేయర్‌ను అభ్యర్థించారు.

జంటనగరాలకుచెందిన ఖితుకులకు వసతి కల్పించుటకయి నిర్దేశించిన స్థలాన్ని మేయర్ బృందము చూచారు.

బ్రాహ్మణపల్లిలో పాఠశాల ఏర్పాటు

ఇల్లెందు, డిసెంబర్ 15

హరిజన సేవా సంఘ అర్గనైజర్ శ్రీ ఆలేటి సోమయ్యగారు ఇల్లెందు తాలూకా ఉసిరికాయలపల్లి మౌజా బ్రాహ్మణపల్లిలో ప్రాథమికపాఠశాల ఏర్పాటుచేయుటను గూర్చి ఈ క్రింది విధముగా వ్రాస్తున్నారు.

బ్రాహ్మణపల్లి: ఇల్లెందు పట్టణానికి మూడు మైళ్ళ దూరానవుంది. అచ్చట అందరూ కోయలు నివసిస్తున్నారు. షుమారు వంద గృహములకుపైబడి వున్నవి. అచ్చటపాఠశాల లేనందున పిల్లలు విద్యనభ్యసించజాలక పోవుచున్నారు. ఇతర సమీపగ్రామాలకైనా వెళ్ళి చదువుకొనుటకు అవకాశములు లేవు. పాఠశాల ఏర్పడినట్లయితే వెంటనే 40 వరకు పిల్లలు స్కూలులో ప్రవేశించుదురు. విద్యాభివృద్ధికిగాను ఒక పాఠశాలను ఏర్పాటు చేయించాలని జిల్లాపరిషత్తు ఖమ్మం, అధ్యక్షులవారికి విన్నవించుకోబడినది. బ్రాహ్మణపల్లి ప్రజలు ఉపాధ్యాయునికి, పాఠశాల ఏర్పాటుకు గృహవసతులు కల్పించ సిద్ధముగా వున్నారు.

పైపాఠశాల వ్యవహారాలపట్ల జిల్లా పరిషత్తు అధికారులు సత్వర చర్యలు జరుపవలెనని కోరుతున్నాను.

.....

దేవరకొండ ఉపాధ్యాయ సమితి సమావేశం

దేవరకొండ, డిసెం 15

ఇటీవల జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ దేవరకొండ సమితి అత్యవసర సర్వసభ్య సమావేశములో ఈ క్రింది తీర్మానములు ఆమోదించబడినవి. ఉపాధ్యాయులు తమ విద్యార్హతలను పెంచుకొనుటకు ఇవ్వబడు పరీక్షల పరీక్షా కాలమును డ్యూటీ కాలముగా ఇంతకు ముందు వలెనే పరిగణిస్తూ పరీక్షలలో కూర్చుండు ఉపాధ్యాయుల సంఖ్య పాఠశాలలోని మొత్తము ఉపాధ్యాయుల సంఖ్యలోని 20 శాతమును 30 శాతమును పెంచవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానము చేయబడినది.

తెలంగాణా రక్షణల క్రింద 1961-62 సంవత్సరము ప్రమోషనులకు అర్హులయినవారికి వెంటనే ప్రమోషనుఇవ్వవలెనని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ప్రభుత్వపరీక్షల కమీషనరుచే నిర్వహించబడు ఈ సివిల్ తరగతి (మిడిల్) పరీక్షల పరీక్షా కేంద్రములు హైదరాబాదులోనేగాక ప్రతి తాలూకా కేంద్రములో కూడా ఏర్పాటు చేయవలయునన్న అభిప్రాయాన్ని వ్యక్తముచేస్తూ మరో తీర్మానము చేయబడినది.

జి. సి. రేకుల సరఫరా

హైదరాబాద్, డిసెంబరు 15

కంట్రోలు సరుకుల డైరెక్టరు దిగువ విధముగా ప్రకటిస్తున్నారు.

ఇంటికప్పులు, కారుపెడ్డులు, చిన్నగుడిసెలకు రేకులు వేసుకోదలచినవారు చాలామంది రేకులకై అభ్యర్థిస్తున్న కారణముగా 15 రేకులకన్నా తక్కువ అవసరమున్నవారికి వాటి సరఫరాకై మునిసిపల్ అనుమతి, అనుమతించిన ప్లాను లేకుండా రాయితీ ఇచ్చారు. ఈరాయితీలుఅక్రమ చర్యలకు దారితీస్తున్నాయని 6 నెలల అనుభవంతెలుపుతున్నది. జి. సి. రేకులరాష్ట్రం కోటాను యీమధ్యనే చాలా వరకు తగ్గించారు. అందువల్ల లోగా ఇచ్చిన పైరాయితీని ఇప్పుడు ఉపసంహరించుకోవాలని నిశ్చయించారు. కావున ఇకముందు జి. పి. రేకులు కావలసిన వారు సంఖ్యతో నిమిత్తములేకుండా, మంజూరు అయిన ప్లానును, మునిసిపల్ అనుమతిని తీసుకొని దరఖాస్తులు పంపాలి.

మేయర్ ప్రభృతులు నగర పర్యటన

హైదరాబాదు, డిసెం 15

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ శ్రీయుతులు రామమూర్తి నాయుడు, వెంకటేశం ప్రభృతులు మున్సిపల్ కమిషనర్ శ్రీ లోకనాథం వార్డుకార్పొరేటర్లు, శ్రీ కె. ఎస్. నారాయణ ఎం. ఎల్. ఏ తో కలసి చిలకలగూడా, సీతాఫలమండి ప్రాంతాలకు చెందిన మున్సిపల్ నియోజకవర్గాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానికులు రోడ్లు, విద్యుద్దీపాలు, క్రీడాస్థలాలు యేర్పాటు చేయవలసిందని మేయర్‌ను అభ్యర్థించారు.

జంటనగరాలకుచెందిన ఖితుకులకు వసతి కల్పించుటకయి నిర్దేశించిన స్థలాన్ని మేయర్ బృందము చూచారు.

బ్రాహ్మణపల్లిలో పాఠశాల ఏర్పాటు

ఇల్లెందు, డిసెంబర్ 15

హరిజన సేవా సంఘ అర్గనైజర్ శ్రీ ఆలేటి సోమయ్యగారు ఇల్లెందు తాలూకా ఉసిరికాయలపల్లి మౌజా బ్రాహ్మణపల్లిలో ప్రాథమికపాఠశాల ఏర్పాటుచేయుటను గూర్చి ఈ క్రింది విధముగా వ్రాస్తున్నారు.

బ్రాహ్మణపల్లి: ఇల్లెందు పట్టణానికి మూడు మైళ్ళ దూరానవుంది. అచ్చట అందరూ కోయలు నివసిస్తున్నారు. షుమారు వంద గృహములకుపైబడి వున్నవి. అచ్చటపాఠశాల లేనందున పిల్లలు విద్యనభ్యసించజాలక పోవుచున్నారు. ఇతర సమీపగ్రామాలకైనా వెళ్ళి చదువుకొనుటకు అవకాశములు లేవు. పాఠశాల ఏర్పడినట్లయితే వెంటనే 40 వరకు పిల్లలు స్కూలులో ప్రవేశించుదురు. విద్యాభివృద్ధికిగాను ఒక పాఠశాలను ఏర్పాటు చేయించాలని జిల్లాపరిషత్తు ఖమ్మం, అధ్యక్షులవారికి విన్నవించుకోబడినది. బ్రాహ్మణపల్లి ప్రజలు ఉపాధ్యాయునికి, పాఠశాల ఏర్పాటుకు గృహవసతులు కల్పించ సిద్ధముగా వున్నారు.

పైపాఠశాల వ్యవహారాలపట్ల జిల్లా పరిషత్తు అధికారులు సత్వర చర్యలు జరుపవలెనని కోరుతున్నాను.

మహబూబ్‌నగర్ విద్యార్థులక్రీడోత్సవాలు

మహబూబునగరం, డిసెం 15

స్థానిక ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల విద్యార్థుల క్రీడోత్సవాలు ఈనెల 7వ తేదీనుండి 11వ తేదీవరకు అయిదురోజులు కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో విజయవంతముగా జరుపబడినవి. దాదాపు 18 పాఠశాలలు ఈ ఆటల పోటీలలో పాల్గొని తమతమ విద్యార్థుల విద్యార్థినుల ప్రతిభను ప్రకటింప జేసినవి. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ భానుమూర్తి గారు ఈఉత్సవాలకు అధ్యక్షత వహించారు.

ప్రతిదినము ఉదయము 8 గంటల నుండి 10-30 వరకు సాయంకాలము 3 గంటలనుండి 6 గంటలవరకు ఆటల పోటీలు జరిగినవి. చెంచారేస్, పోటాపోటీరేస్, కబడ్డి, టోకా పరుగులు కథలపోటీ, పద్యాలపోటీ, ముగ్గుల పోటీ, ప్రార్థనాపోటీ సూత్ర యజ్ఞ పోటీ సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు ఈ ఉత్సవాలలో జరిగినవి. 11వ తేదీ సాయంకాలము 6 గంటలకు ఆసవలీ మీర్జాగారి అధ్యక్షతలో బహిరంగసభ జరిగినది. ఈ సందర్భములో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ భానుమూర్తిగారు ప్రసంగిస్తూ ఈసంవత్సరం విద్యార్థులు విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగటంవల్ల ఈ ఉత్సవాలు విజయవంతముగా జరిగినవనియు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కూడా తమ బాధ్యతలను గ్రహించారని తెలుపుతూ ఇకముందు కూడా ఈలాటి వాతావరణము సృష్టించుటలో ఉపాధ్యాయుల బాధ్యత చాలా కలదని తెలుపుతూ సభను ప్రారంభించారు. పలువురుప్రముఖుల ప్రసంగాల అనంతరము డి. సి. సి ప్రసిడెంటు కె. శిద్దిలింగప్పగారు ఉపాధ్యాయులకు విద్యార్థులకు సలహా స్ఫురింగుతూ ఉపన్యసించారు. స్థానిక పురపాలక సంఘాధ్యక్షులగు సత్తూరి రంగయ్యగారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థినులకు బహుమతుల పంచిపెట్టారు. కార్యదర్శిగారి కృతజ్ఞతాంతరము తేనీటి విందుతో ఉత్సవ కార్యక్రమము ముగింపబడినది.

(మా. వి.)

ఖమ్మంలో ముక్కోటి ఉత్సవాలకు భారీయెత్తున సన్నాహాలు

(మా.వి)

ఖమ్మం, డిసెంబరు 15

ఈనెల 18 వ తేదీనుండి 24 వ తేదీవరకు ఖమ్మం కోటబురుజువద్ద వేంచేసివున్న స్తంభాద్రిపుర నరసింహస్వామివారి ఆలయంలో ముక్కోటి ఉత్సవములు వారమురోజులపాటు బ్రహ్మాండంగా జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఈఉత్సవాల్లోవివిధ సంగీత కచ్చేరీలు, హరికథ, పౌరాణిక నాటకప్రదర్శనములు, దశావతారముల అలంకరణము ఇత్యాది ప్రత్యేకతలకు ప్రాముఖ్యము ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది.

ఈఉత్సవాలను జయప్రదముగా కొనసాగించుటకు డా॥ పి. లక్ష్మణాచార్యుని పర్యవేక్షకులుగా పనిప్రారంభించారు.

సంగారెడ్డి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

(మా.వి)

సంగారెడ్డి, డిసెంబరు 15

సంగారెడ్డిలో తాలూకా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు జరిగినవి.

శ్రీయుతులు బి. హన్మంత్‌రెడ్డి, (పరవతిసంఘము ముఖాత్కాపూర్), పి. వీరన్న (పరవతి సంఘం పొట్టిపల్లి), శివనాగప్ప (గల్లా గోదాము సదాశివపేట), ఆర్. లక్ష్మీనారాయణ (గల్లా గోదాము మల్కాపూర్), మరియు బి. భిక్షయ్య సభ్యులుగాఎన్నికైనారు.

శ్రీ కె.వి. కాంక్రిష్ణారెడ్డి సొసైటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

ఎన్నికలు శ్రీతొగరపల్లి రాంచంద్రారెడ్డిగారి అధ్వర్యములో జరిగినవి.

హత్యలు, అపహరణలు, చిత్రహింసలు

ఉత్తర వియత్నాం గెరిల్లా దళాల ఘాతుకాలు: అమెరికా విదేశాంగశాఖ వెల్లడి

వాషింగ్టన్, డిసెం 15

1961 నవంబరు నెల మొదట్లో దక్షిణ వియత్నాం విన్ బిన్ రాష్ట్రంలో పయనిస్తున్న ఒక మోటారు కారుకు నేలలో పాతిపెట్టబడిన ఒకమందు పాతర తగిలి పేలి అందులోనినలుగురు వ్యక్తులు—ఒక జిల్లా అధికారితో సహా తక్షణం మరణించారు.

కమ్యూనిస్టు హింసా ఉద్యమంలో హత్య, అపహరణలు, చిత్రహింసలు ముఖ్యంగా విలయ తాండవం చేస్తున్నవి. ఆ ఉద్యమం లక్ష్యం ప్రజలలో భయోత్పాతం కల్గించి, సైగాన్ ప్రభుత్వాన్ని కమ్యూనిస్టులు ఆక్రమించటానికి ప్రజలు అడ్డుపెట్టకుండా చూడటం.

"శాంతికి ముప్పు - దక్షిణ వియత్నామ్‌ను జయించేటందుకు ఉత్తర వియత్నాం ప్రయత్నం" అనే ఒక నివేదికను అమెరికా విదేశాంగ శాఖవారు డిసెంబరు 8వ తేదీన వెల్లడి చేస్తూ ఈ ఇండో-చైనా ద్వీపకల్పం కోసం కమ్యూనిస్టులు ఎలాంటి భీభత్సాన్ని సృష్టిస్తున్నారో వివరించారు.

స్థానికంగా కీర్తిప్రతిష్ఠలుగల వ్యక్తి బెదిరింపే ఆ ప్రాంతాల పౌరులందరకూ అది వెంటనే తెలుస్తుంది; కనుక అలాంటి వారిని దూరంపట్టాలని కమ్యూనిస్టులు వెంటనే తమ భీభత్సకాండ ప్రారంభించారు, అంటే ప్రజాసేవకు వినియోగపడేవ్యక్తిగానీ, అధికారిగానీ ఆ చిత్రవధకు బలికావాలన్నమాట.

హనోయ్ ప్రభుత్వం దక్షిణాదిని ఈ హింసాకాండ ప్రారంభించిన 1958 మొదలుకొని ప్రజలలోభయాందోళనలు రేకెత్తించేటందుకూ కమ్యూనిస్టు అధికారం చెలాయించేటందుకూ అనేక వందలమంది గ్రామాధికారులను చిత్రవధ చేశారు.

వధించబడిన ఆ పసికందులు-జిల్లా అధికారి సంతానం - లాగా ఎంతో మందిని ఆ కమ్యూనిస్టులు పొట్టనుపెట్టుకుంటున్నారు. సైగాన్ ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం ఉన్నా సరే వారు హింసాకాండకు అహుతి అనవలసిందే.

ఎత్తుకుపోయి చిత్రహింస చేసిన సంఘటనలకు ఉదాహరణంగా ఆ నివేదికలో కర్నల్ హోంగ్ తుయ్ వామ్ సంఘటనను ఆ నివేదికలో ఉదాహరించారు. జెనీవా ఒప్పందం అమలు జరిగేటట్టు చూసేటందుకు ఏర్పడిన అంతర్జాతీయ అదుపు సంఘములో దక్షిణ వియత్నాం ప్రతినిధి వర్గ నాయకుడుగా కర్నల్ హోంగ్ పనిచేస్తూండేవాడు. సైగాన్‌కు15కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆయన వ్యవసాయ క్షేత్రం నుంచి 1961 అక్టోబరు మొదటి తేదీని కొందరు ఆయుధాలతో వచ్చి ఆయనను ఎత్తుకు పోయారు. ఆయన విడుదల కోసం ప్రభుత్వం చేసిన అభ్యర్థనలన్నీ వృథా అయిపోయినవి.

పదిరోజుల తర్వాత ఆయన కళేబరం సైగాన్ నదిలో తేలుతూ కనిపించింది. హోంగ్ చిత్రవధకు గురియైనట్లు దానిమీద గుర్తులు ఉన్నవి. పాఠశాలలను మూయించడం ముఖ్య లక్ష్యమయింది. ఉపాధ్యాయులను హత్యచేయటం, పాఠశాల భవనాలను ధ్వంసము చేయటము మూలముగా 40 పాఠశాలలు మూలబడి వేలాది బాలలకు విద్య లేకుండా పోయింది.

గ్రామ ఆరోగ్యాధికారులనూ, గ్రామీణ సాంకేతికులను హత్యచేసిగాని లేక చేస్తున్న పనులనుంచి వెళ్ళగొట్టో, అక్కడి కార్యక్రమాలకు కమ్యూనిస్టులు అంతరాయము కలిగించారు. ఎలక్ట్రిసిటీ జనరేటర్లు, బావులను త్రవ్వే యంత్రాలు మొదలయిన పరికరాలను సెద్ద ఎత్తున ఎత్తుకపోయారు. నల్లదుస్తులు ధరించిన గెరిల్లాలు రాత్రిపూట తరుచుగా ఆస్పత్రులమీద దాడిచేసి అక్కడి సామాన్లన్నింటిని దోపిడి చేయసాగారు. అలా డబ్బు, ఆహార సరఫరాలను కూడా ఎత్తుకుపోయారు.

సమితి ప్రపంచ ఆరోగ్యసంస్థ, అమెరికా మద్దతు ఇస్తున్న ప్రభుత్వ మలేరియా నిర్మూలన కార్యక్రమానికి తీవ్ర అంతరాయము కలిగించటము ఆ విప్లవకారుల పనులలో ఒకటి. మలేరియా నిర్మూలన సిబ్బంది మీద దాడులు జరగడము చేత అనేక రాష్ట్రాలలో దోమలను చంపే మందులు చల్లే కార్యక్రమానికి దెబ్బ తగిలింది. కమ్యూనిస్టు దళాలు ఆక్రమించిన చెదురుబొదురు ప్రాంతాలలో విధ్వంసక చర్యలు తీవ్రమయినట్లు కార్యక్రమాలు కనిపించినవి. కమ్యూనిస్టులు ఇష్టమొచ్చినట్లు ప్రజలపై పన్నులు వేయసాగారు. ఆహార పదార్థాల పంపిణీని తమ అదుపులోనికి లాక్కొన్నారు. చట్ట సమ్మతమైన ప్రభుత్వముపట్ల సానుభూతిగల వాళ్ళందరినీ శిక్షించారు.

అమెరికా విదేశాంగశాఖ నివేదికలోని విషయాలను క్రోడీకరించి చెప్పాలంటే "దక్షిణాది ప్రజలశాంతి భద్రతలకు దారితీసే ప్రతివిషయమూ కమ్యూనిస్టులకు కంటకముగా కనిపించింది...మానవ సంక్షేమ, సేవలకు పనికివచ్చే ప్రతి విషయము వారిదుష్కార్యాలకు లక్ష్యమయింది. తమ ప్రభుత్వానికి ప్రజలకుగానీ, సేవ చేయదలచుకొన్న వారి పేర్లను ఆ కమ్యూనిస్టులు "అనవసర మనుష్యుల" జాబితాలో చేర్చారు.

(మొదటి పేజీ తరువాయి)

పోర్చుగీసు అనుకూల భూస్వామి గృహంతగులపెట్టినట్లు ఆతనిసేవకుడు పోర్చుగీసు ఏజంటుగా పని చేస్తున్నందున హతమార్చినట్లుకూడ తెలియవచ్చింది.

సాంగ్యూంఅనుచోట నేడుజాతీయవాదులు పోర్చుగీసుసైనికస్థావరంమీద దాడి చేశారనీ గత మూడుదినాలలో ఇది యిక్కడే రెండవ గెరిల్లా దాడి అనీ తెలుస్తున్నది.

గోవా జాతీయవాదులు ఆయుధాలుచూపి బెదిరించి పోర్చుగీసుసైనికశకటాల్ని చాలచోట్ల నిరోధించి శోధిస్తున్నారనీ అవిశ్వాసం చూపిన 40 మంది సైనికులు నేడు కూడా అరెస్టయ్యారని తెలియవచ్చింది.

పోర్చుగీసు బలాల కేంద్రీకరణ కారణముగానే గోవా సరిహద్దుల్లోకి భారతసేనలు జాగ్రత్తా చర్యగా పంపబడిన వివరాలను పేర్కొంటూ భద్రతా సంఘాధ్యక్షునికి భారత ప్రభుత్వము మూడవ వివరణ పత్రాన్ని నిన్న అందజేసింది.

బ్రెజిలియన్ రాయబారి కార్యాలయం ద్వారా ఇటీవల అందిన పోర్చుగీసు పత్రికలలోకూడా సంప్రదింపులధోరణి లేదనీ అందలి అంశాలు భారత ప్రభుత్వానికి అంగీకార యోగ్యంగాలేవనీ సవర్మతి మున్నగు నౌకలపై తమ కాల్పుల ప్రస్తావనే లేకుండా గోవాకు అంతర్జాతీయ పరిశీలకుల్ని పంపే ప్రతిపాదన మాత్రమే అందున్నదనీ ఢిల్లీలో ప్రకటించబడింది.

లేఖావళి

విద్యాశాఖ దుస్థితి

అయ్యా!

ఖమ్మం పట్టణ కేంద్రంగా నిర్వహింపబడి మార్చి (60-61) లో జరిగిన పరీక్షలలో కూర్చున్న విద్యార్థుల నందరిని "డిబార్" చేయటం జరిగింది. 1250 మంది విద్యార్థులు కాపీచేశారా? చేయని వారి సత్ప్రవర్తనకు విద్యాశాఖాధికారులు కప్పిన శాలువలేమిటి. అట్లాచేసినప్పుడు పరీక్షా పర్యవేక్షకులు ఏం చేస్తున్నట్లు?

ఇటువంటివి ఏమీ ఆలోచించకుండా విద్యార్థులనందర్నీ "డిబార్" చేయటం తెలంగాణా చరిత్రలో కన్పడదు.

సంజాయిషీ పత్రాలలో ఒకటి, రెండు సబ్జెక్టులలో సంజాయిషీ అడిగి ఇచ్చిన సమాధానాలు 250 మందివి కూడాసంతృప్తి లేనిగా '62 సప్లిమెంటరీ (అక్టోబర్) లో అన్ని సబ్జెక్టులు కూడా ఇమ్మని ఉత్తరువు జారీచేసింది విద్యాశాఖ.

"విద్యాశాఖ" అన్ని శాఖలలో తెలివైనదని, మనస్తత్వాన్ని క్షుణ్ణంగా తెలిసికొన్నదనేదివట్టిభ్రమే. తెలివిగల విద్యార్థులు, ఇతర సాంకేతిక విద్యల నభ్యసించవలసిన విద్యార్థులకు రెండు సంవత్సరములు వృథా అయితే వారి వయఃపరిమితి దాటిపోతుంది. అంతేకాకుండా ఐచ్ఛిక విషయాలు, వాటిలోని "ప్రాక్టికల్స్" కూడా పరీక్షలలో ఇవ్వాలంటే చాలా కష్టం. ఇప్పటికే నవమాసాలు వానపెట్టి ఇంత కఠినశిక్ష విధిస్తారని ఎవ్వరూ తలంచలేదు. ఒక సంవత్సరము విద్యార్థులంతా శిక్ష అనుభవించారు. ఇకనైనా వారి ఫలితాలు ప్రకటించి తప్పిన వారు వచ్చే మార్చిలో కూర్చునేందుకు తగిన సదుపాయం కల్పించేందుకు, విద్యాశాఖాధికారులు, రాజకీయవేత్తలు తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

ఖమ్మం 15-12-61 | ఇట్లు సత్యనారాయణరావు.

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, డిసెం 15

బంగారం	120-50
ఆర్నా చీప్	120-75
నవరణ	96-00
వెండి (1కిలోగ్రాంధర)	209-00
చిల్లర (10గ్రాంలధర)	2-12

Notice of Application for Succession Certificate

IN THE COURT OF THE CHIEF JUDGE,
City Civil Court, Hyderabad at Secunderabad.

O. P. No. 120 of 1961

Satyendranath Trimbakrao Mainkar ... Petitioner
Vs.
Madhukar Trimbakrao Mainkar and Others. Respondents

To
ALL WHOM IT MAY CONCERN.

Notice is hereby given that on the 29th day of November 1961, application was made to this Court by the abovenamed petitioner for the grant to him a Certificate under Part X of the Indian Succession Act, 1925 with respect to certain debts and securities of late Trimbakrao Vasudev Mainkar, 3-3-1003, Kutbiguda, Hyderabad who died on the 4th day of July 1961 and that the 23rd day of December 1961 has been appointed for the hearing thereof when you are at liberty to appear and oppose the same.

And also take notice that you are not required to present any application or petition for the said purpose and that the addresses for the service of the said Petitioner is that of his counsel, M/s M. Shankar Ram and S. Mohan Rao, Advocates. 253, Marredpalli, Secunderabad-26.

Dated: the 13th day of December, 1961.

By Order of the Court.

M. Shankar Ram & S. Mohan Rao
Advocates for Petitioner.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుచుచున్నది.

గోషామహల్ స్టేడియం- హైద్రాబాద్.

ప్రతిరోజు 2 ప్రదర్శనములు: 6-15 మరియు 9-15 గంటలకు

నేడు, రేపు సా॥ 3-15 గంటలకు మ్యాటినీ.

మిమ్ముల సంభ్రమాశ్చర్యములలో ముంచెత్తు మహత్తర ఆకర్షణీయ ప్రదర్శనం.

మహోజ్వల ఆకర్షణీయ ప్రదర్శనమని కొందరు.
మనమందరము తప్పక చూడవలసినదని అందరూ చెప్పుచున్నారు.

జెమినీ సర్కస్

(ప్రాచ్యఖండములో ప్రఖ్యాత ప్రదర్శనం)

భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అంతటివారే అభినందించియున్నారు.



ప్రపంచములోని అన్ని ప్రాంతములనుండి తెప్పించి మంచి శిక్షణ నిప్పించబడిన వందలాది వన్యమృగములతో చూచుటకు భయోత్పాతముగొల్పు బ్రహ్మాండమైన ప్రదర్శనం

ప్రతి కార్యక్రమం కొనియాడతగినది.

రేట్లు:- బాక్స్ రు. 4-25, డెస్ సర్కిల్ రు. 3-25, మొదటి తరగతి రు. 2-25, రెండవ తరగతి రు. 1-25, గ్యాలరీ రు. 0-65 న. పైసలు.

సర్కస్ ఆవరణలో రు. 4-25; రు. 3-25; రు. 2-25 తరగతులకు ప్రతిరోజు ఉ॥ 9-00 నుండి 12-00 గం॥ ల మధ్యన అడ్వాన్సు బుకింగ్.

ఆహ్లాదకరమైన వినోదమునకు 'జెమినీ' ని జ్ఞాపకముంచుకోండి.

ఫోన్: 5077.

5 వ సంయుక్త వారము

1961 లో

ఉత్తమోత్తమ సాంఘిక చిత్రంగా ప్రజాదరణ పొందుతున్న మేటిచిత్రం

రఘురామ్ ఫిల్మ్సు వారి

తండ్రులు కొడుకులు

(తెలుగు)

తా॥ కృష్ణకుమారి, కాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైదరాబాద్), నూతన నటి "శారద"

దీపక్ మహల్- హైదరాబాద్. లక్ష్మి- వరంగల్.

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30.

—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Editerinted pus Published by N. Narotham Reddy M. A. for the Golkonda Pudlication Lt. Golkonda Printing Prest Hyderabad and P